## పర్మిషన్ లేని స్టోన్ క్రషర్‌పై చర్యలు తీసుకోవాలి



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**కొల్చారం, మార్చి6 ప్రభాతవార్త:** కొల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామ సమీపంలో నిర్వహిస్తున్న స్టోన్ క్రషర్‌కు ఎటువంటి పర్మిషన్‌లు లేకుండా ఇష్టారీతినా నిర్వహిస్తున్న మైనింగ్ బ్లాస్టింగ్ వల్ల రాంపూర్ గ్రామానికి చెందిన బూరిగళ్ల వెంకటికి చెందిన ఇల్లు పూర్తిగాపై కప్పు కూలిపోయింది. ఈ ప్రమా దం రాత్రి 9 గంటల ప్రాంతంలో జరిగడంతో కుటుంబ సభ్యులు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ మేరకు సోమవారం కొల్చారం మండలం బీజేపీ అధ్యక్షులు పాతూరి దయాకార్‌గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ రమేష్‌కి వినతిపత్రం అందజేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, స్టోన్ క్రషర్ నిర్వాహకులపై చర్యలు తీసుకో వాలని వారు కోరారు.




మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


## తరగతి గదుల నిర్మాణానికి ఎంపిపి భూమిపూజ

**మునిపల్లి,మార్చి 6, ప్రభాతవార్త:** మునిపల్లి మండలంలోని కంకోల్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఎంపిపి శైలజాశివకుమార్ మన ఊరు మనబడి కింద మంజూరైన రెండు తరగతి గదుల నిర్మాణానికి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విశ్వనాథం పాటిల్, మండల విద్యాధికారి దశరథ్, ఏఈ మధుకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంతోషమ్మ, ఎస్ఎంసి చైర్మన్ తుల్జారామ్, పంచాయతీ సెక్రటరీ సంతోష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు జయసుధ, మాజీ అసిస్టెంట్ మార్కెటింగ్ చైర్మన్ శ్రీశైలం స్వామి, కాంట్రాక్టర్ గౌసుద్దీన్ ఉపాధ్యాయులు తదితరు లు పాల్గొన్నారు.



తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాన చేస్తున్న ఎంపిపి శైలజాశివకుమార్



ఆరోగ్య మహిళా కరపత్రాలను అందజేస్తున్న దృశ్యం

## 8న వెల్దుర్తిలో ఆరోగ్య మహిళ కేంద్రం ప్రారంభం

### డీఎంహెచ్‌వో చందు నాయక్

**వెల్దుర్తి, మార్చి6 ప్రభాతవార్త:** ఈ నెల 8వ తేదీన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఆరోగ్య మహిళ అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగా ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు ఆదేశానుసారం ఆరోగ్య మహిళ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా డీఎంహెచ్‌వో చందు నాయక్ తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో చందు నాయక్ మాట్లాడుతూ వెల్దుర్తి, శివ్వంపేట మండలాల్లో ఆరోగ్య మహిళ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ కేంద్రాలు మహిళల కోసమే అని, మహిళా డాక్టర్లు, ఏఎన్ఎంలు పూర్తి సిబ్బంది మహిళలే ఉంటారన్నారు. ప్రతి మంగళవారం మండల కేంద్రాల్లో ఆరోగ్య మహిళ కేంద్రాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. జటిలమైన సమస్యలు ఉన్న వారిని జిల్లా కేంద్రమై మెదక్‌కు పంపడం జరుగుతుందని, అక్కడ సైతం ఆరోగ్య మహిళ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇక్కడ మహిళ కేంద్రాన్ని స్థానిక ఎమెమల్యే మదన్‌రెడ్డి ప్రారంభించనున్నారని తెలిపారు. వెల్దుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పాతదవడతో దీనికి రూ. 29 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని, టెండర్ల జాప్యతో ఆలస్యం జరుగుతుందని, త్వరలో పనులు చేపడతామన్నారు. వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధకారి శ్రీనివాస్, డాక్టర్ శిరీష, స్థానిక సర్పంచి భాగ్యలక్ష్మి ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే మెరుగైన వైద్య సేవలు

### మంత్రి తన్నీరు హరీష్‌రావు



కమ్యూనిటీ ఆస్పత్రిని ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు

**జహీరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రజలు మెరుగైన వైద్యం అందుకుంటున్నారని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కోహీర్ పట్టణంలో 11 కోట్ల రూపాయలతో అదునాతనంగా నూతనంగా నిర్మించిన 50 పడకల కమ్యూనిటీ ఆసుపత్రిని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలోనే ఆరోగ్య మహిళా పథకంలో మహిళల కొరకు 100 ఆసుపత్రులను ప్రారంబించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 9వ తారీఖున మహిళల కొరకు పావలా వడ్డీ కింద 750 కోట్ల రూపాయలను మహిళలకు పంపిణి చేయనున్నామన్నారు.

### డిసిఎంఎస్ కాంప్లెక్స్‌కు మంత్రి శంకుస్థాపన

జహీరాబాద్ పట్టణంలో జిల్లా మార్కెటింగ్ కో ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో 10 కోట్ల రూపాయలతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంప్లెక్స్ భవన నిర్మాణానికి ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సోమవారం పూజా కార్యక్రమాలు నిర్వహించి శ్రీకారం చుట్టారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, టీఎస్ఎంఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, రాష్ట్ర మైనార్టీ కమీషన్ సభ్యులు మహ్మద్ తన్వీర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్, ఎస్ఎంఎస్ డైరెక్టరులు ఖాతా కనకరాజు, వెంకటేశంగౌడ్, వెకంటేశ్వర్లు, మానెయ్య, రామచందర్, మాజీ మున్సిపల్ చైర్మన్లు అల్లాడి నర్సింలు, మంకాల్ సుభాష్, నాయ కులు షేఖ్ ఫరీద్, నామ రవికిరణ్, సయ్యద్ మోహియోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల్లో పల్లకి సేవ

**పాపన్నపేట, మార్చి 6, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ సన్నిదిలో పౌర్ణమి పర్వదినాన్ని పురష్క రించుకుని సోమవారం రాత్రికి పల్లకి సేవ కార్యక్రమం భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహా న్ని అందంగా అలంకరించిన పల్లకిలో ప్రతిష్టించుకుని భాజా భజంత్రీలతో అమ్మవారి ఆలయానికి పల్లకి సేవ చేరుకోగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం నుంచి పల్లకి సేవను శివాలయం మీదుగా రాజగోపురం గండా ఆల యం వరకు ఊరేగింపు చేరుకుంది. పల్లకి సేవను తిలకించేందుకు ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్, ధర్మకర్తలు వెంకటేశం, శ్రీనివాస్, పెంట య్య, సాయిలు, బూషణం, మోహన్‌రావుఉ, మనోహర్, యాదాగౌడ్, సిద్దిరాములు, బాగారెడ్డి, చక్రపాణి, కిషన్ ఆలయ ఇఓ సారశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులు ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



పల్లకి సేవ నిర్వహిస్తున్న దృశ్యం

# ఏప్రిల్ మొదటి వారంలోగా ఐటి టవర్ పనులు పూర్తి చేయాలి

### కలెక్టర్ నిర్మాణ ఏజెన్సీలకు ఆదేశాలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఏప్రిల్ మొదటి వారంలోపు ఐటి టవర్ ప్రారంభోత్సవం చేసేలా పనులు శరవేగంగా పూర్తి చేయాలని నిర్మాణ ఏజెన్సీలను జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ఆదేశించారు. మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆదేశాల మేరకు సోమవారం ఆయన ఐటి టవర్, సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి శివారు నుంచి దుద్దెడ వరకు రైల్వే లైన్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఐటి టవర్ పనులు వేగంగా నడవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. పనుల్లో వేగం పెంచాలని అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అందరూ అధికారులు సమన్వయంతో ఏప్రిల్ మొదటి వారంలోపు అన్ని పనులు చేయాలన్నారు. అనంతరం మందపల్లి శివారులోని హెచ్‌కెఅర్ రోడ్డు వద్ద రైల్వే లైన్ కలిసే చోట బ్రిడ్జి నిర్మాణ పనులకు రోడ్డుకు చేయాల్సిన పనులను హెచ్‌కెఅర్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. రైల్వే లైన్ పనులు అపవద్దని అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భూ బాధితులకు కలెక్టర్ విన్నవించారు. నిర్ణీత గడువులోపు పనులు పూర్తి చేయాలని రైల్వే నిర్మాణ అధికారులు, నిర్మాణ ఎజెన్సీలకు సూచించారు. అయన వెంట గజ్వేల్ అర్డీఓ విజేందర్‌రెడ్డి, రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ జనార్ధన్‌బాబు ఉన్నారు.



రైల్వే లైన్ పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్



సమావేశంలో మాట్లాడుతున్న టిఎస్ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు రాదఘవేందర్‌రెడ్డి

## జూకల్‌లో మహిళా దినోత్సవం

**కంది, మార్చి 6, ప్రభాతవార్త:** మండలంలోని జూకల్ గ్రామంలో సోమవారం తెలంగాణ రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదరిన, సీనియర్ సివిల్ జడ్జి జె హన్మంతరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు కాసాల రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల ప్రకారం అప్పుల పాలైన రైతులు తమ పరిధిలోని బ్యాంకుల నుంచి పంట రుణాలు అందుకునేందుకు ధరఖాస్తులు చేసుకోవాలని, బ్యాంకులు సానుకూలంగా స్పందించకుంటే న్యాయ సేవాధికార సంస్థలో ఫిర్యాదు చేయాలని సూచించారు. సీనియర్ సివిల్ జడ్జి జె హన్మంతరావు మాట్లాడుతూ మహిళలను గౌరవించాల్సిన అవసరం ప్రతి పురుషుడిపై ఉందని గుర్తు చేశారు. ప్రతి అమ్మాయిని చదివించాలని, బాల్య వివాహాలకు దూరంగా ఉండాలన్నారు. గ్రామాల్లో చిన్ని చిన్న తగాదాలు, భూ వివాదాలు వస్తే న్యాయసేవాధికార సంస్థను సంప్రదించలన్నారు. న్యాయవాదులు నీలిమ, సౌజన్య, గ్రామ సర్పంచ్ మధుసూధన్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు, రైతులు కుఎ రమేష్, రాంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నర్సింలు, యం లక్ష్మయ్య, గోపాల్, ఎల్లయ్య, రాములు, ఆంజనేయులు, సత్తయ్య, కారోబార్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య రక్షణకు పోలీసు కృషి అమోఘం

### రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు



క్రికికట్ కేర్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు దృశ్యం

**సంగారెడ్డి టౌన్, మార్చి 6, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్‌రేట్‌కు ఐఎస్ఓ హోదాలు దక్కాయి. ప్రజలకు సేవలందిస్తూ ఆదరాభిమానాలు అందుకుంటున్న జిల్లా కలెక్టరేట్‌కు ఐఎస్ఓ 9001, పర్యావరణ, హరితహారం పచ్చదనానికి సంబంధించి ఐఎస్ఓ 14001లు దక్కడంతో సోమవారం రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖామాత్యులు తన్నీరు హరీష్‌రావు సదరు పత్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌కు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్‌కు రెండు అవార్డులు దక్కడం ఆనందంగా ఉందని, అందుకు కృషి సల్పిన అధికారులను మంత్రి అభినందించారు. మానవ మనుగడ కొరకు ముందు చూపుతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు గుర్తు చేశారు. తెలంగాణలో హరితహారంలో 270 కోట్ల మొ క్కలు నాటే కార్యక్రమానికి సిఎం కేసిఆర్ శ్రీకారం చుట్టి నట్లు వివరించారు. మొక్కల పెంపకంతో 7 శాతం పచ్చదనం పెరగడంతో రాష్ట్ర అగ్రభాగాన నిలిచిందని ఆనందం వ్యక్తం చేశారు. అంతకు ముందు కలెక్టరేట్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకుని ఆయా బ్లాకుల్లో ఆయా శాఖల అధికారులతో కలిసి మంత్రి మొక్కలు నాటారు.

### ప్రజాస్వామ్య రక్షణలో పోలీసు పనితీరు భేష్

ప్రజాస్వామ్య రక్షణలో తెలంగాణ పోలీసులు నిమగ్నమై ఉన్నారని, పోలీసుల పనితీరు రాష్ట్రంలో భేషుగ్గా ఉందని మంత్రి హరీష్‌రావు కొనియాడారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో జిల్లా వైద్య కళాశాల ఆధ్వర్యంలో పోలీస్ ఆరోగ్య రక్షణ మెడికల్ క్యాంపును, జిల్లా ఆస్పత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్‌లను మంత్రి హరీష్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో మొదటి విడతగా పోలీస్ ఆరోగ్య రక్షను ప్రారంభించామని, రెండ విడతలో సంగారెడ్డి జిల్లాలో ప్రారంభించినట్లు పేర్కొన్నారు. విధి నిర్వాహణలో పోలీ సులు అర్ధాకలితో, కంటి నిండా నిద్ర లేక విధులు నిర్వహిస్తారని, ఫలితంగా అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఉంటాయని, అందుకు ఆరోగ్య రక్షతో ఆరోగ్యాన్ని కాపాడుకునే అవకాశాలు ఉంటాయన్నారు. క్యాంప్‌లో 57 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

### రేడియాలజీ యూనిట్‌ను ప్రారంభించిన మంత్రి

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 23.75 కోట్లతొ నిర్మించనున్న క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణానిక, 1.30 కోట్లతో ఏర్పాటు చసిన రేడియాలజీ యూనిట్‌ను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని డాక్టర్లు, సిబ్బంది తమ విధి నిర్వాహణను అంకిత భావంతో నిర్వహిస్తున్నట్లు మంత్రి కొనియాడారు. జిల్లాలో 83 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆస్పత్రిలోనే జరగడం ఇందుకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలోనే సంగారెడ్డి జిల్లా మొదటి స్థానాన్ని ఆక్రమించిందని ఆనందం వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, టిఎస్ఎంఐడి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఇల్లా కలెక్టర్ శరత్, అదనపు కలెక్టరులు వీరారెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నరహరిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి, వైస్ చైర్మన్ లతా, ఎంపిపి అధ్యక్షులు సరళ పాల్గొన్నారు.

## పండించిన పంటను దళారులకు అమ్మి నష్టపోవద్దు

### గజ్వేల్ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్



శనగల కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాస్

**జగదేవ్‌పూర్, మార్చి 6 (ప్రభాతవార్త):** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన శనగ పంటను దళారులకు అమ్మి నష్టపోవద్దని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపిపి బాలేషంగౌడ్‌లు అన్నారు. జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శనగల కొనుగోలుకేంద్రాన్ని సోమవారం పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, జెడ్పిటిసి సుధాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని రైతులందరూ శనగల కొనుగోలుకేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. క్వింటాల్ శనగలకు రూ.5,335 మద్దతు ధర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి వివిధ రకాల పంటలను నేరుగా కొనుగోలు చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం రైతులకు మాయమాటలు చెప్పి మోసగిస్తుందని అన్నారు. రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలుకేంద్రం ద్వారా కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొత్త లక్ష్మిశ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి కవితశ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి, మండల రైతుబంధు కో-ఆర్డినేటర్ బట్టు సుధాకర్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, మండల వ్యవసాయాధికారి వసంతరావు, స్థానిక ఉపసర్పంచ్, మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బింగి మల్లేశం, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ద నాగరాజు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు యాదవరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

### పంచాయితీ అధికారులపై మంత్రి ఆగ్రహం

**కంది, మార్చి 6, ప్రభాతవార్త:** జాతీయ రహదారిపై మురుగునీరు ప్రవహిస్తు ఉండటాన్ని గమనించి రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పంచాయితీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి హరీష్‌రావు సంగారెడ్డి వైపు తన కాన్వా యిలో వెళుతున్న క్రమంలో జాతీయ రహదారిఇపై మురుగునీరు ప్రవహిస్తున్నట్లు గుర్తించి అక్కడే ఆగి అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. జాతీయ రహదారిపై ఎలా మురుగునీరు ప్రవహిస్తే ఎలా అని మంత్రి ప్రశ్నించారు. కంది, పోతిరెడ్డిపల్లి పంచాయితీ అధికారులు ఎవరని మంత్రి ఆరా తీశారు. రోడ్ల వెంట మురుగు నీరు ప్రవహించకుండా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి హరీష్‌రావు ఆదేశాలు జారీ చేశారు.

# పన్నులు తగ్గించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

### మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

**చేర్యాల, మార్చి 6, ప్రభాతవార్త :** చేర్యాల మున్సిపాలిటీలో పెంచిన ఇంటి పన్నులు తగ్గించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి స్పష్టం చేశారు. చేర్యాల మున్సిపల్ కార్యాలయం ముందు జెఎసి అఖిలపక్షం అధ్వర్యంలో సోమవారం మహా ధర్నా నిర్వహించారు.ధర్నాకు జెఎసి చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ అధ్యక్షత వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి భూ కబ్జాల మీద ఉన్న అసక్తి చేర్యాల ప్రాంత అభివృద్ధిపై ఏమాత్రం లేదన్నారు. చేర్యాల పట్టణ మున్సిపాలిటీ పరిసర ప్రాంత ప్రజలు రెక్కాడితే కానీ డొక్కాడని కడు పేదరికంతో జీవనం కొనసాగిస్తున్నారని పన్నులు కట్టలేని పరిస్థితుల్లో ఉన్న ప్రజలపై మోయలేని భారాన్ని మోపి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. మున్సిపాలిటీలో అత్యధికంగా పన్నులు పెంచి ప్రజల జీవితాలతో చెలగాటం అడుతున్నారని మండిపడ్డారు. ఇంటి పన్నులను రద్దు చేసి పాత పద్దతిలోనే కొనసాగించాలని లేని పక్షంలో పట్టణ బంద్‌కు పిలుపునిస్తామన్నారు. కార్యక్రమంలో జెఎసి, వివిధ పార్టీల నాయకులు మల్లారెడ్డి, అశోక్, అది శ్రీనివాస్, నర్సింగరావు, కళావతి, అగంరెడ్డి, యాదయ్య, సత్యనారాయణ, బిక్షపతి, నరసింహారెడ్డి, లింగం, నాగరాజు, చిరంజీవులు, రవి, భూమయ్య, నాగరాజు, శ్రీకాంత్, శ్రీధర్‌గౌడ్, వసంత, జాషువా, సురేందర్, మల్లేశం, శ ంకరయ్య, భద్రయ్య, నర్సి రెడ్డి, వెంకటేశం, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



అందోళనలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

# పోలీస్ పహారా మధ్య గౌరవెల్లి నిర్వాసితుల ఆమరణదీక్షలు..!

- సిద్దిపేట ఆసుపత్రిలో దీక్ష కొనసాగింపు
-గుడాటిపల్లి శిబిరంలో మద్దతుగా మరో ఇద్దరు నిర్వాసితుల దీక్షలు ఆరంభం

**హుస్నాబాద్, మార్చి6, ప్రభాతవార్త**

ముంపు నిర్వాపితుల పరిహారం కోసం పెళ్ళయిన యువతులకు సైతం ముంపు పరిహారవ్వాలనే డిమాండ్‌తో ఆందోళన చేపట్టిన గౌరవెల్లి భూనిర్వాసితులలో గుడాటిపల్లి గ్రామ సర్పంచ్ బద్దం రాజారెడ్డి గత రెండు రోజుల క్రితం ఆమరణ దీక్ష చేపట్టగా హుటాహుటిన సద్దిపేట పోలీస్‌కమిషనర్ శ్వేత ఆదేశాల మేరకు హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్ సర్పంచ్ రాజారెడ్డిని దీక్షా శిబిరం నుండి సిద్దిపేటలోని ప్రధాన అసుపత్రకి తరలించిన నేపథ్యంలో ఆసుపత్రిలో సైతం దీక్షను కొనసాగించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న దరిమిలా భారీగా పోలీస్ బలగాలను మోహరంచారు.ఈ నేపథ్యంలో సర్పంచ్ రాజారెడ్డికి అండగా మద్దతునిస్తున్న గుడాటిపల్లి గ్రామానికి చెందిన నిర్వాసితులు మరో ఇద్దరు సైతం అమరణ దీక్షకు సిద్దమయ్యారు.దీక్షకు దిగిన ఇద్దరిలో నల్ల మహేందర్‌రెడ్డి,సుంకరి అజయ్‌లు ఆందోళన శిబిరంలో దీక్షలో కూర్చున్నారు.ఈ పరిస్థితిపై పోలీస్‌వర్గాలు నిశితంగా దీక్ష విషయంలో గమనిస్తున్నాయి.ఇదిలా ఉండగా సిద్దిపేటలో దీక్షను అలానే కొనసాగిస్తున్న రాజారెడ్డిని పరామర్శించేందుకు పోలీస్‌బలగాలు ఎవరినీ అనుమతించడం లేదని సమాచారం.చివరకు మీడియాను సైతం వెళ్ళనీయకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు.



సర్పంచ్‌కు అండగా దీక్షకు దిగిన నిర్వాసితులు

## ప్రజావాణికి 88 దరఖాస్తులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 88 దరఖా స్తులను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి ఎంతో నమ్మకంతో తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రజలు వస్తారని తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించి దరఖాస్తు దారులకు న్యాయం చేయాలన్నారు. వివిధశాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న దృశ్యం

## శ్రీ చైతన్య పాఠశాలల అనుమతి నిరాకరిస్తూ ఉత్తర్వులు జారీ

**తాండూరు టౌన్ మార్చి6,ప్రభాతవార్త :**
రీజినల్ జాయింట్ డైరెక్టర్,హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు వికారాబాద్ పరిధిలోని ఎన్నెపల్లి మరియు తాండూరు శాంతినగర్‌లో గల శ్రీచైతన్య పాఠశాలలను ప్రస్తుత విద్యా సంవత్సరం 2022=23 చివరి పని రోజుల వరకు మాత్రమే నడుస్తాయని వచ్చే విద్యా సంవత్సరం 2023=24పైన పేర్కొన్న శ్రీ చైతన్య పాఠశాలలు కొనసాగించుటకు అనుమతి నిరాకరిస్తూ ఉత్తర్వులు జారీ చేయబడ్డాయని జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి ఒక ప్రకటలో తెలియజేశారు.విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించగలరని ఆమె తెలియజేశారు.

## హెడ్‌కానిస్టేబుల్ రామకృష్ణకు సన్మానం



**తాండూరు టౌన్ మార్చి6,ప్రభాతవార్త :**
తాండూరు పిఎస్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న రామకృష్ణ ఆదివారం మధ్యాహ్నం సమయంలో వాళ్ల కాలనీలో ఇంటి పక్కన గల ఇంటిలో కాపాడండి కాపాడండి అని అరుపులు వినబడడంతో వెంటనే రామకృష్ణ అక్కడికి వెళ్లి చూడగా నగేష్ అనే వ్యక్తి గుండె నొప్పితో కింద పడిపోయి ఉండడాన్ని గమనించి వెంబడే సిపిఆర్ చేసి అక్కడి నుండి ఆసుపత్రికి తరలించాడు.దీంతో సిపిఆర్ చేయడం వల్ల నగేష్ ప్రాణాపాయం నుండి బయపడడంతో దీనిని గుర్తించిన పోలీసు అధికారులు సోమవారం హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణనీ సన్మానించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారి మాట్లాడుతూ...అందరూ కూడా సిపిఆర్ యొక్క విధానాన్ని తెలుసుకొని ఉండాలని ఆకస్మాత్తుగా పడిపోవడం హార్ట్ ఎటాక్ సంభవించడం లాంటివి జరిగినప్పుడు ప్రతి ఒక్కరూ సమయస్ఫూర్తితో ప్రథమంగా సిపిఆర్‌ను చేసి హాస్పిటల్‌కి తీసుకువెళ్లాలిలని సూచించారు.అందరూ సిపిఆర్ విధానాన్ని గురించి తప్పనిసరిగా తెలుసుకుని ఉండాలని పోలీసు అధికారులు పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి
### - ప్రజావాణిలో 28 ఫిర్యాదులు



ప్రజావాణిలో ఫిర్యాదును స్వీకరిస్తున్న అధికారులు.

**తాండూరు, మార్చి 6, ప్రభాతవార్త :**
ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు కృషి చేస్తామని తాండూరు మున్సిపల్ మేనేజర్ నరేందర్‌రెడ్డి తెలిపారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం తాండూరు మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10-30 గంటల నుండి 2గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్‌రెడ్డి, డీఈ రంగనాథం, టౌన్ ప్లానింగ్ అధికారి పాల్గొని ప్రజల ఫిర్యాదులను స్వీకరించారు. ఆసరా ఫించన్లు, పారిశుధ్యం, తాగునీరు, అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు అందినట్లు మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలకు సంబంధించి 28 ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని, ఆసరా ఫించన్‌లకు సంబంధించి అత్యధికంగా 25 ఫిర్యాదు అందాయని, పారిశుధ్యంకు సంబంధించి ఒక్క ఫిర్యాదు, టౌన్ ప్లానింగ్‌కు సంబంధించి 2 ఫిర్యాదులు అందాయని మేనేజర్ నరేందర్‌రెడ్డి తెలిపారు. ప్రజలు అందించిన ఫిర్యాదులను సంబంధింత శాఖల అధికారులకు అందజేస్తామని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమేష్ కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దైవచింతనతో మానసిక ప్రశాంతత



**పరిగి మార్చి6,ప్రభాతవార్త :**
ప్రతి ఒక్కరూ దైవచింతనని అలమర్చుకోవాలని బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం పరిగి మండలం రంగంపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి,బొడ్రాయి పున ప్రతిష్టాపన,ఎల్లమ్మ విగ్ర పున ప్రతిష్ఠాపన ఉత్సవానికి ముఖ్యఅతిథిగా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.తనవంతు విరాళంగా 51వేల రూపాయలను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పూజలు చేయాలని పేర్కొన్నారు.అనంతరం డిసిసిబి చైర్మన్‌ను గ్రామ నాయకులు,ఉత్సవ కమిటీ,గ్రామస్థులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,ఉత్సవ కమిటీ సభ్యులు,యువకులు,పాల్గొన్నారు.

## బాధితులను ఆదుకోవడమే బిఎమ్ఆర్ ఫౌండేషన్ లక్ష్యం

**కుల్కచర్ల మార్చి06,ప్రభాతవార్త :** బాదితులను ఆదుకోవడమే బిఎమ్ఆర్ పౌండేషన్ లక్ష్యమని డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని తిర్మలాపూర్ గ్రామంలో ఎర్రగొల్ల వెంకటయ్య మరణించడంతో తాను అందుబాటులో లేకపోయినా మృతుడి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిగి నియోజకవర్గంలో విశిష్ట సేవలు అందించడమే లక్ష్యంగా బిఎమ్ఆర్ ఫౌండేషన్ పనిచేస్తున్నదని బాదితులను,నిరుపే దలను ఆర్తికంగా వెనుకబడిన సరస్వతి పుత్రులకు తగిన సహయ సహకారాలు అందిస్తున్నామని అన్నారు.ఫౌండేషన్‌ను మరింత విస్తృత పరిచి మరింత ఎక్కువ మందికి సహయం అందేలా కృషి చేస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్నయ్య,గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాములు, సీనియర్ నాయకుడు కనంకం మొగులయ్య,బిఎమ్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్‌కేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**మర్పల్లి మార్చి 6ప్రభాతవార్త :** మర్పల్లి మండల పరిదిలోని కల్‌ఖోడ గ్రామానికి చెందిన చెవుల శ్రీనివాస్ ఆదివారం రోజు మధ్యాహ్నం ఆకస్మాత్తుగా మృతి చెందాడు ఇట్టి విషయం తెలుసుకున్న ఎస్‌కేఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వికారాబాద్ గ్రంథాలయ మాజి చైర్మెన్ కొండల్‌రెడ్డి కల్‌ఖోడ గ్రామ ఎంపీటీసి శ్రీవిద్యవెంకటేశ్ ద్వారా మృతుడి అంత్యక్రియలకు 5000రూపాయలు పంపారు వారు గ్రామస్తులతో కలసి మృతుడి కుటుంబానికి వెళ్లి వారికుటుంబ సభ్యులను పరామర్శించి ట్రస్ట్ ద్వారా పంపిన 5000వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకటేశ్ శ్రీవాస్ సుదర్శన్ రత్నం యాదగిరి వెంకటేశ్ ఇబ్రహీం రాములుడి.శ్రీనివాస్ బలరాజ్ పాల్గొన్నారు.

## అదానీ కంపెనీకి మోడీ ప్రభుత్వం అండదండలు : చల్లా వంశీచంద్‌రెడ్డి

**ఆమనగల్లు, మార్చి6, ప్రభాతవార్త:** దేశంలో కార్పోరేట్ సంస్థల ప్రయోజనాల కోసం ప్రధానమంత్రి నరేంద్రమోడీ దొంగదారిలో దేశ సంపదను కట్టబెడుతున్నారని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే, ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కుట్రలకు పన్నాగం పన్నుతుందని, ఇప్పటికే అనేక ప్రభుత్వ సంస్థలను నీరుగార్చి ప్రైవేటుకు ధారదత్తం చేసిందని ఆయన విమర్శించారు. ఎస్‌బిఐ 80 వేలకోట్లు, ఎల్ఐసి 30వేల కోట్లను అదానీ సంస్థలలో బలవంతంగా పెట్టుబడులు పెట్టించారని, ఆపెట్టుబడులు నష్టాలను చవిచూస్తున్నాయని ఇది పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు తీరని అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాల ప్రభుత్వాలను పడగొట్టడానికి బిజేపి ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలను వినియోగించుకుంటూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందని, ఇది ముమ్మాటికీ ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధికార దుర్వినియోగానికి నిదర్శనమన్నారు. ఎస్‌బిఐ, ఎల్‌ఐసి సంస్థల పెట్టుబడులపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఏఐసిసి నిరసన దీక్షలకు పిలుపునిచ్చింది. ఈమేరకు టిపిసిసి ఆదేశానుసారం సోమవారం ఆమనగల్లు పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఎదుట కాంగ్రెస్‌పార్టీ నిరసన దీక్ష చేపట్టింది. దీక్షకు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డి, టిపిసిసి కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈసంధర్భంగా చల్లా వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ బిజేపి కార్పోరేట్ పాలనపట్ల దేశ ప్రజలు విసిగెత్తిపోయారని ఆరోపించారు. అధికార దుర్వినియోగంతో అధికారంలోకి వస్తున్న బిజేపి ప్రభుత్వాలు ప్రజల సంక్షేమాభివృద్ధికి తూట్లు పొడుస్తున్నాయన్నారు. ఎన్నికల ముందు ఆరువందల స్థానంలో ఉన్న అదానీ బిజేపి ప్రభుత్వ హయాంలో 2వ స్థానానికి ఎలా చేరుకున్నారో ప్రధాని నరేంద్రమోడీ ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో అనేక ప్రభుత్వ రంగ సంస్థలు నష్టాలను ఎదుర్కొవడానికి వెనుక కేంద్ర ప్రభుత్వం పన్నుతున్న కుట్రలే కారణమని విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్యం అవహాస్యపాలు చేస్తుందని చల్లా కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మా, డిసిసి నాయకులు బిక్యనాయక్, శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, మండ్లి రాములు, కానుగుల దశరథం, వస్పుల మానయ్య, బిచ్యనాయక్, వెంకటేశ్, వస్పుల శ్రీశైలం, మోత్యనాయక్, ఎంపి ఖలీల్, మహేశ్, హలీమ్, సురేష్‌నాయక్, ఫరీద్, రాఘవేందర్, ఖాదర్, రాఘవేందర్, గాజుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



నిరసన దీక్షలో ప్రసంగిస్తున్న చల్లా వంశీచంద్‌రెడ్డి

## ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న ప్రభుత్వానికి పతనం ఖాయం

**పరిగి మాజీ శాసనసభ్యుడు రామ్మోహన్‌రెడ్డి ధీమా**

**పూడూరు, మార్చి 6, ప్రభాతవార్త :**
ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో పతనం ఖాయం డిసిసి అధ్యక్షుడు,పరిగి మాజీ శాసనసభ్యుడు టి రామ్మోహన్‌రెడ్డి ధీమా వ్యక్తంచేశారు.ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్రలో భాగంగా పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు సోమవారం వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పరిధిలోని కెరవెళ్లి.సిరిగాయపల్లి గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సిరిగాయపల్లిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఎన్ని అడ్డంకులు ఎదురైనా యూపీఏ చైర్పర్సన్,కాంగ్రెస్‌పార్టీ నాటి అధినేత్రి సోనియాగాంధీ గతంలో తీసుకున్న నిర్ణయంతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనవల్ల దోపిడీ రాజ్యంగా ఏర్పడిందని ఆరోపించారు. ప్రాణహిత,చేవెళ్ల,పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల ఊసేలేదని,రైతులకు ఇస్తున్న 24 గంటల ఉచిత కరెంటు ఉష్‌కాకిగా మిగిలిందని,పేదలకు ఇస్తామన్న డబుల్ బెడ్రూంల అడ్రస్సు గల్లంతు అయ్యిందని ఆరోపించారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోని వచ్చిన వెంటనే రైతుల జీవితాల్లో వెలుగులు నింపే విధంగా రూ. 2లక్షల రుణమాఫీ,ఇందిరమ్మ రైతు బరోసా పథకం,భూమి ఉన్న రైతులతోపాటు కౌలు రైతులకు ఏడాదికి ఎకరాకు రూ.15వేలు ఇస్తామని వివరించారు.రైతులు పండించిన పంటలకు మద్దత్తు ధరతో కొనుగోలు చేస్తామని,నష్టపోయిన పంటలకు భీమా పథకం,కౌలు రైతులకు సైతం వర్తించే విధంగా చర్యలు తీసుకుంటామని,మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేస్తామని తెలిపారు.వరంగల్ డిక్లరేషన్‌లో జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ప్రకటించిన విధానాలను పూర్తి స్థాయిలో ప్రజలకు వివరించాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఎం నర్సింహ్మారెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి,మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు సురేందర్,ఎంపిటిసి ఆరీఫ్,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శులు పెంటయ్య,శ్రీనివాస్‌రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్,పార్టీ నాయకులు మోయిన్,కాటం రాంచెంద్రయ్య,జగన్ మోహన్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, నర్సింలు,మల్లేశం,పలు గ్రామాల ప్రజా ప్రతి నిధులు, నాయకులు పాల్గొన్నారు.



పూడూరు మండలం సిరిగాయపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న డిసిసి అధ్యక్షుడు,పరిగి మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేందర్,పిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి తదితరులు

## తూతూ మంత్రంగా సాగిన సర్వసభ్య సమావేశం

**-సమావేశం మధ్యలోనే వెళ్ళిపోయిన ఆయా శాఖల అధికారులు**
**-నిర్లక్షంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి**
**-ప్రజాప్రతినిధులను అగౌరవ పరుస్తున్నారని ఎంపిపి ఆందోళన**




మాట్లాడుతున్న యంపిపి టి.అనురాధ

**పెద్దేముల్, మార్చి 6, ప్రభాతవార్త:**
పెద్దేముల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా సాగింది. యంపిపి టి.అనురాధ రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ ఎజెండాలను చదివి సమావేశం ముగియక ముందే ఒక్కొక్కరు వెళ్ళిపోయారు. ఆర్‌టిసి, ఇరిగేషన్ శాఖల అధికారులు సమావేశానికి హాజరు కాలేదు. ఈ సందర్బంగా యంపిపి టి,అనురాధ మాట్లాడుతూ సమావేశం మధ్యలోనే అధికారులు వెళ్ళడం ప్రజాప్రతినిధులను అగౌరవ పరుస్తున్నట్లేనని ఆందోళన వ్యక్తంచేశారు. సమావేశానికి ఆయా శాఖల అధికారులు గైర్హాజర్ కావడం, వచ్చిన అధికారులు మధ్యలోనే వెళ్ళిపోవడంతో అసహనం వ్యక్తం చేస్తు వారిపై చర్యలు తీసుకునేలా చూడాలని యంపిడిఓను కోరారు. సమావేశం పేరిట కాలయాపన చేస్తున్నారని, అధికారులు సమన్వయంతో పనిచేస్తే సమస్యలు ఉండవని అన్నారు. తట్టెపల్లి యంపిటిసి శంకర్ మాట్లాడుతూ తట్టెపల్లి-అడ్కిచెర్ల రొడ్డు అధ్వాన్నంగా మారిందని, దీంతో బస్సులు నడవక ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. మంబాపూర్ యంపిటిసి వై.శ్రీనివాస్ మాట్లాడుతూ పనులలో నాత్యత ఉండటంలేదని, సంబందిత అధికారులు పర్యవేక్షణ లోపమే కారణమని అన్నారు. సర్పంచ్ ఆర్.శ్రావన్ మాట్లాడుతూ రైతు వేదిక నిర్మించి మూడెళ్ళు గడిచిన ఇంతవరకు మిగిలిన రూ.2.25 లక్షలు బిల్లులు రాలేదని అన్నారు. అడ్కిచెర్ల యంపిటిసి ధన్‌సింగ్ మాట్లాడుతూ అంగన్‌వాడి ద్వారా పిల్లలకు, గర్బిణీలకు, బాలింతలకు ఏమేమి ఇస్తున్నారో ఇచ్చెముందు తమకు కూడా సమాచారం ఇవ్వాలని అన్నారు. బండపల్లిలో క్రీడాప్రాంగణం పనులను పూర్తిచేసిన బిల్లులు ఇంతవరకు చెల్లించలేదని సర్పంచ్ రమేష్ అన్నారు. సమస్యలు పరిష్కారం కాని సమావేశాలెందుకని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ లక్ష్మప్ప, వైస్ యంపిపి మధులత, కోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ ఉప్పరి మహేందర్, మండల విద్యాదికారి వెంకటయ్య, ఆర్ఐ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చేసిన పనికి బిల్లులు చెల్లించాలని అడుగుతున్న సర్పంచ్

## నిర్వహణ లోపాలు కప్పిపుచుకోవడానికే ప్రైవేటు జపం
### - టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్



మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**షాద్‌నగర్, మార్చి 6, (ప్రభాతవార్త) :**
జపం... జపం... జపం... దొంగ జపం.... తపం... తపం... తపం.. ప్రైవేటు తపం... అంటూ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ప్రధాన మంత్రి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడాన్ని తీవ్ర స్థాయిలో తప్పు పట్టారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉన్న లోపాలను సరిచేయడం మానేసి నష్టాలు వస్తున్నాయని, వాటిని ప్రైవేటు పరం చేయడం హేయమైన చర్య అని ఆయన కేంద్ర బీజేపీ ప్రభుత్వా తీరును విమర్శించారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను సక్రమంగా నిర్వహించడం మానేసి వాటిని ప్రైవేటు పరం చేయడాని నిరసిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని మహబూబ్‌నగర్ రోడ్డులో ఉన్న ఎస్‌బీఐ బ్యాంక్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడి దిష్టిబొమ్మను దగ్ధం చేసి ప్రధానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బాబర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, కార్మిక నాయకుడు రఘు, శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందెమోహన్, సీతారాం, ఆశోక్, కాంగ్రెస్ పార్టీ ఫరూక్‌నగర్ మండల అధ్యక్షురాలు నాగలక్ష్మీ, బ్లాక్ కాంగ్రెస్, కిసాన్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్‌యుఐ,మహిళా కాంగ్రెస్, ఎస్సీ, సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ సెల్, బీసీ సెల్, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేదల సంక్షేమాన్ని విస్మరిస్తున్న కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు

**యాచారం, మార్చి 6 ప్రభాతవార్త**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలూ రెండూ రెండేనని, సంపన్నులకు కొమ్ము కాస్తూ పేదల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మోటె శ్రీశైలం అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నల్లధనాన్ని వెలికితీస్తామన్న మోదీ ఎం చేస్తున్నాడని ప్రశ్నించారు. తెలంగాణలో ప్రజల అవసరాలు తీర్చని ప్రాజెక్టులను నిర్మించి సొమ్ము చేసుకున్నాడని కెసిఆర్‌పై మండిపడ్డారు. కులాలు, మతాల పేరుతో దేశంలో ప్రజలను రెచ్చగొడుతూ కేంద్ర ప్రభుత్వం పబ్బం గడుపుకుంటుందన్నారు. తెలంగాణలో కుల మతాలకు అందాల్సిన నిధులను దుర్వినియోగం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని దుయ్యబట్టారు. దేశంలో, రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతుందన్నారు. సామాన్యుడికి ఎక్కడ చూసినా అన్యాయమే జరుగుతుందని, కాంగ్రెస్ హయాంలోనే పేదలకు న్యాయం జరిగిందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో తెలంగాణలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని తగిన గుణపాఠం చెబుతారన్నారు.

## కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా జగదీష్‌రావు నియామకం



కోరే జగదీష్‌రావుకు నియామక పత్రం అందజేస్తున్న టిపిసిసి ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి

**యాచారం, మార్చి 6 ప్రభాతవార్త**
మండలంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోరే జగదీష్‌రావును మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ సోమవారం టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మస్కు నరసింహ ఆధ్వర్యంలో నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి చైతన్యపరచాలన్నారు. రానున్న ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు కార్యకర్తలంతా సైనికుల్లా కృషి చేయాలన్నారు. మండలంలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కొడవగంటి శ్రీనివాస్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోటె శ్రీశైలం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గౌరారం వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జయప్రకాష్, జిల్లా నాయకులు గడల మల్లేష్, వరికుప్పల సుధాకర్, కొండోజు రామాచారి, మఱేడిపల్లి మల్లిఖార్జున్‌రెడ్డి, బొజ్జ వెంకట్‌రెడ్డి, సూదిని వేణుగోపాల్, తక్కెళ్లపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు మద్దెల వెంకటేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంటెకార్ తులసి కుమార్, మలా కపురం కృష్ణ, గోరింక సురేష్, సోషల్ మీడియా కంటేకార్ సుశీల్‌కుమార్, నాయకులు కంబాలపల్లి బసవయ్య, వలవోతు సత్తయ్య, కంబాలపల్లి యాదయ్య, మారేడుపల్లి గోవర్ధన్‌రెడ్డి, కుందవరం మహిపాల్‌రెడ్డి, కంబాలపల్లి రాజు, కంబాలపల్లి గిరి, కోన్‌రెడ్డి నరేష్, మల్కాపురం కృష్ణ, పంతం ప్రవీణ్, పదకంటి వెంకటేష్, కంబాలపల్లి అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురు పేకాట రాయుళ్ళు అరెస్టు

**పెద్దేముల్, మార్చి 6, ప్రభాతవార్త:**
ఆరుగురు పేకాట రాయుళ్ళను అరెస్టు చేసిన సంఘటన పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ అన్వేష్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ....మండలంలోని గోపాల్‌పూర్ సమీపంలో పేకాట ఆడుతున్న సమాచారం తెలుసుకున్న టాస్క్‌పోర్స్ పోలీసులు, పెద్దేముల్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 20 వేలు స్వాదీనం చేసుకొని కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## విద్యాభివృద్ధికి తోడ్పాటునందించడం హర్షణీయం
### -బహదూర్‌పుర ఎమ్మెల్యే మోజం ఖాన్



పదవ తరగతి విద్యార్థులకు పుస్తకాలను అందిస్తున్న మహదూర్ పుర ఎమ్మెల్యే మోజంఖాన్

**కొడంగల్,మార్చి 6ప్రభాతవార్త**
విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను అందిస్తు విద్యాభివృద్ధికి తోడ్పాటునందించడం హర్షణీయమని బహదూర్‌పుర ఎమ్మెల్యే మోజంఖాన్ అన్నారు. సోమవారం కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎంఐఎం పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్బీ.గుల్షన్ అద్వర్యంలో పదవ తరగతి ఉర్దూ మీడియం విద్యార్ధినిలకు అల్ ఇన్ వన్ పుస్తకాల అందజేత కార్యక్రమానికి హాజరైన ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.విద్యతోనే అభివృద్ది సాధ్యమని విద్యార్దులు బాగా చదువుకొని ఉన్నత స్దానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తు ప్రజల పక్షాన నిలుస్తున్న ఎస్బీ,గుల్షన్ పదవ తరగతి విద్యార్దినిలకు ఉచితంగా పుస్తకాలను అందిస్తు వారి బంగారు భవిష్యత్తుకు తోడ్పాటునందిస్తున్నారని పేర్కొన్నారు.పదవ తరగతి విద్యార్దినిల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉచితంగా అందిస్తున్న పుస్తకాలను సద్వినియోగం చేసుకొని రానున్న వార్శిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు.ఈ సందర్బంగా ఎస్బీ.గుల్షన్‌ను ఎమ్మెల్యే అభినందించారు.కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నాయకులు హక్ నజీర్,ఎండీ.ముర్తుజా,షేక్ రుమాన్, ఎండీ.అమీద్,ఎండీ.షానవాజ్,ఎండీ.సైఫాన్,ఎండీ.అజార్,ఎండీ.ఏజాజ్‌లతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



.స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు.

**బొంరాస్‌పేట్,మార్చి6,ప్రభాతవార్త ః**
బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని రెయిన్ బో పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవంను కరస్పాండెంట్ రఘువేందర్ యాదవ్ ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా ప్రత్యేకంగా తయారై తమ స్నేహితులకు పాఠ్యంశాలను ఉదయం నుండి బోధించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చరణ్,సాహితీ యాదవ్,త్రిశాంత్‌లకు ఉపాధ్యాయులు బహుమతులను అందించారు.డిఈఓగా శివరామ్,ఎంఈఓగా స్వాతి,ఎచ్ఎంగా స్నేహ,ఉపాధ్యాయులుగా 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పార్వతి,కవిత,సాగరిక,శ్వేత, స్వరూప, యాదమ్మ,హైమద్,అన్వర్,సన,పాఠశాల విద్యార్థులు, పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి



శివాలయం ప్రాంగణంలో షెడ్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కొడంగల్,మార్చి 6ప్రభాతవార్త**
కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డు తెలంగ్‌వాడీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పరిశీలించారు. సోమవారం కాలనీలో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ఆయన అనంతరం కాలనీ ప్రజలను వివిధ సమస్యలపై అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపడుతు త్వరితగతిన పూర్తి చేయాలని సంభందిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదని,ఎక్కడైనా సమస్యలు ఉంటే ప్రజలు తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.అనంతరం పట్టణ శివారులోని గాడిబాయి శివాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శివాలయం ప్రాంగణంలో వేసిన షెడ్‌ను పరిశీలించారు.ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,బొంరాస్‌పేట్ పీఏసీఎస్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి,సర్పంచ్‌లు సయ్యద్ అంజద్,మాజీ సర్పంచ్ రమేష్ బాబు,ఆలయ అర్చకులు కిట్టుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను పెంచితే... ప్రకృతి మనలను రక్షిస్తుంది
### - కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి

**షాద్‌నగర్, మార్చి 6, (ప్రభాతవార్త) :**
ప్రస్తుత తరుణంలో వాతావరణం పూర్తిగా కలుషితమవుతుందని, ప్రతి ఒక్కరు మొక్కలను పెంచితే... అవి పెరిగి పెద్దవై మనలను రక్షిస్తాయని కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా ఎంపీ సంతోష్ కుమార్ పిలుపు మేరకు మహిళ దినోత్సవం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పోస్టర్‌ను సోమవారం కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పిల్లలను పెంచడంలో స్త్రీమూర్తులు చూపించే ప్రేమ,, జాగ్రత్తలు అద్భుతమని, అంతే ప్రేమతో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరు మొక్కలను నాటి ప్రపంచాన్ని రక్షించాలని ఆమె కోరారు. నాటి ప్రతి మొక్క భవిష్యత్ తరాన్ని కాపాడుతుందన్నారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ స్వీకరించిన ప్రతి ఒక్కరు మహిళ దినోత్సవం రోజు మొక్కలను నాటి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, వారు సహితం మొక్కలు నాటే విధంగా చూడాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# గీత కార్మికుల కుటుంబాలను వీధి పాలు చేయొద్దు ...!

**-నందిగామ బీఆర్ఎస్ ఉప సర్పంచ్ సర్కారుకు మొర**



నందిగామ శివారు లింగమూర్తుల వాగులో ఈత వనాలను దగ్ధం చేసిన దృశ్యం

**నందిగామ మార్చి6,ప్రభాతవార్త :**
గీత కార్మీక వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న 120 గౌడ కుటుంబాలను వీధిపాలు చెయ్యొద్దని,నందిగామ బీఆర్ఎస్ ఉప సర్పంచ్ మేక్కొండ కుమార్ గౌడ్ సోమవారం సామాజిక మాధ్యమంలో వాట్స్ఫ్ ద్వారా బీఆర్ఎస్ సర్కారుకు మొరపెట్టుకున్నారు.నందిగామ గ్రామ రెవెన్యూ శివారులో ఉన్న లింగమూర్లు స్వామి దేవాలయం సమీపంలో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు,వ్యాపారం ముసుగులో ఈత చెట్లను తొలగించి కాల్చివేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కులవృత్తిని నమ్ముకొని కుటుంబాలను పోషించుకోని జీవించే గౌడ కులస్థులు జీవానాధారమైన ఈగ చెట్లను రియల్ ఎస్టేట్ వ్యాపారులు నరికి చదను చేసుకుంటున్న ప్రజాప్రతినిధులు గాని,సంబంధిత శాఖ ఎక్సైజ్ అధికారులు గాని పట్టించుకున్న పాపాన పోలేదని ఉప సర్పంచ్ తీవ్ర విచారం వెలిబుచ్చారు.పకృతి ప్రసాదించిన ఈతవనాలను నరికి వేసి దహనం చేయడం పట్ల,గీత కార్మికులకు ఈ ప్రాంతంలో రక్షణ లేకుండా పోయిందని,ఇప్పటికైన సంబంధిత శాఖ అధికారులు న్యాయం ఈత వనాలను నరికిన వ్యాపారులపై చర్యలు తీసుకొని గీత కార్మికులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్‌తోనే పేద ప్రజలకు సుస్తిర సంక్షేమ పాలన

**మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి**



**తలకొండపల్లి మార్చి6,ప్రభాతవార్త :**
కాంగ్రెస్‌తోనే పేద ప్రజలకు సుస్తిర సంక్షేమ పాలన లభిస్తుందని ఎఐసిసి కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర యొక్క సందేశాన్ని గడప,గడపకు చేర్చేందుకు మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్రను తలకొండపల్లి మండలంలోని జులపల్లి గ్రామంలో చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.500లకే సిలిండర్ ఇస్తామని నిరుపేదలకు న్యాయం జరగాలి అంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం తథ్యమని దీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడినడ,జూలపల్లి వార్డు మెంబర్ అనిల్ ,ఫరీద్,రమేష్, జులపల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు రమేష్,మధు,రాఘవేందర్ రెడ్డి, అఖిల్ బాబా,తదితరులు పాల్గొన్నారు.

## వేదిక్ మ్యాథ్స్‌లో లిటిల్‌స్కాలర్స్ టెక్నోస్కూల్ విద్యార్థి ప్రతిభ



విద్యార్థినిని సన్మానిస్తున్న పాఠశాల యాజమాన్యం

**ఆమనగల్లు, మార్చి6, ప్రభాతవార్త:**
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి వేదిక్ మ్యాథ్స్ పోటీలలో ఆమనగల్లుకు చెందిన విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభ చాటి జిల్లాస్థాయి పోటీలో ప్రథమ బహుమతి సాధించింది. పట్టణంలోని లిటిల్‌స్కాలర్స్ టెక్నోస్కూల్‌కు చెందిన 7వ తరగతి విద్యార్థిని పి. జ్యోతి ఆదివారం జడ్చర్ల పట్టణంలో విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ ల్యాబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వేదిక్ మ్యాథ్స్ పోటీలలో పాల్గొన్నది. జిల్లా వ్యాప్తంగా 20 పాఠశాలలకు చెందిన 1000 మంది విద్యార్థులు పోటీలో పాల్గొనగా పి. జ్యోతి ఉత్తమ ప్రతిభ చాటి మొదటి స్థానం కైవసం చేసుకుంది. ఈమేరకు సోమవారం ఆమనగల్లు పట్టణంలోని లిటిల్ స్కాలర్స్ టెక్నోస్కూల్ ఆవరణలో పాఠశాల చైర్మన్ చుక్క అల్లాజీగౌడ్, అకాడమిక్ అడ్వయిజర్ జిల్లెల సుదర్శన్‌రెడ్డి, కరస్పాండెంట్ జిల్లెల సుజాతారెడ్డి, డైరెక్టర్ చుక్క సావిత్రిగౌడ్‌లు విజేత పి. జ్యోతిని శాలువా కప్పి సన్మానించారు. పాఠశాల చైర్మన్ చుక్క అల్లాజీగౌడ్ మాట్లాడుతూ....ఏకాగ్రత, అంకితభావంతో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ ల్యాబ్ బి. నర్సింహ్మా, పాఠశాల ఉపాధ్యా యబృందం శ్రీరామ్, యాదయ్యగౌడ్, మల్లేశ్, చలం, బిక్కు, నరేందర్, స్వాతి, శ్వేత, హైమావతి, గీతా, రాధిక, శ్రీజన్య, ఉష, అలేఖ్య, శోభ పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ సాయం

**తలకొండపల్లి మార్చి6,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండలంలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అసంపూర్తి ఇంటి నిర్మాణంలో భాగంగా సోమవారం నిరుపేద కుటుంబాలకు చెందిన కోల నరేష్,బోయినిపల్లి కృష్ణ,ముకురాల మల్లయ్య,కళ్యాణ్ కర్పాండుల ఇంటి నిర్మాణం కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇసుక తదితర సామాగ్రిన్ని ఇప్పించారు.ఈ సందర్భంగా ఆ నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మ్యాక శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ మైసయ్య,అశోక్ గౌడ్,భాస్కర్ రెడ్డి,పరమేష్,మెకానిక్ శ్రీనివాసులు, కోల నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## కొర్రెములలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 6, ప్రభాతవార్త:** కొర్రెముల గ్రామానికి చెందిన దేవేంద్రకు 36 వేల రూపాయల సీఎం రిలిఫ్ ఫండ్ చెక్కును సోమవారం గ్రామ సర్పంచ్ వెంకటేశ్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేదలకు సీఎం రిలిఫ్ ఫండ్ వరమని అన్నారు. అనారోగ్యంతో కష్టాల్లో ఉన్న వారికి అప్పులపాలు కాకుండా సీఎం నుండి మంజూరు అయ్యే నగదు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. సీఎం రిలిఫ్ ఫండ్ చెక్కు పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ ఓరుగంటి వెంకటేశ్ గౌడ్ తో పాటు ఎంపీటీసీ బొడ్డు వినోద, ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, వార్డు సభ్యుడు దయ్యాల ఆంజనేయులు పాల్గొన్నారు.



కొర్రెములలో బాధితుడికి సీఎం రిలిఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న సర్పంచ్ వెంకటేశ్ గౌడ్ తదితరులు.

# ఝూటా మాటలతో ప్రజలను మోసం చేయవద్దు: తాండ్ర రవీందర్



రిలే దీక్షలకు సంఘీభావం తెలిపి మాట్లాడుతున్న బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్

**యాచారం, మార్చి 6 ప్రభాతవార్త**
గత 33 రోజులుగా ఆగ్రోఫీడ్ బొక్కల కంపెనీని మూసివేయాలని కొత్తపల్లి గ్రామస్తులు ధర్నా చేస్తుంటే వారికి మద్దతుగా బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ 33 రోజుల నుండి దీక్ష చేస్తుంటే తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్, ఎమ్మెల్యే స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేకపోవడం చూస్తుంటే అధికారులు ఎమ్మెల్యే మాట వి ంటున్నారా లేని విన్నట్లు నటిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. సోమవారం మొదటి దశగా గవర్నర్‌కు బిజెపి ఆధ్వర్యంలో ఉత్తరాలు రాస్తున్నామని, ఎంత కష్టమైనా గవర్నర్ అనుమతి తీసుకుని గ్రామస్తులతో కలిసి గవర్నర్‌ను కలిసి సమస్యను విన్నవిస్తామన్నారు. గ్రామస్తుల సమస్య పరిష్కారానికి ఎలాంటి పోరాటాలకైనా సిద్ధమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్, నందివనపర్తి మాజీ సర్పంచ్ విజయ్‌కుమార్, బిజెవైఎం రాష్ట్ర నాయకులు పుప్పాల శాంతికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి శ్రీధర్‌గౌడ్, మల్కీజ్‌గూడ ఉపసర్పంచ్ పల్లపు నరేష్, ఉపాధ్యక్షులు పత్తి రాజు, ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ, బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గుప్తా, కిసాన్ మోర్చా మండల నాయకులు పాండురెడ్డి, బీజేవైఎం మండల కార్యదర్శి గంగల శేఖర్, శెట్టిపల్లి శివకుమార్ పాల్గొన్నారు.

# శాంతివనం పరిసరాల్లో "రియల్ ఆక్రమణ"

**-ఓ ఇద్దరి రియల్ ఎస్టేట్ మిత్రుల మధ్య గుప్పుమన్న విభేదాలు**
**-అనుక్షణం భయం ..భయం**

**నందిగామ మార్చి5,ప్రభాతవార్త :**
రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఓ ఇద్దరి మిత్రుల మధ్య తలెత్తిన భూవివాదం చిలికి చినికి గాలివానలా మారి ఉద్రిక్త వాతావరణానికి దారితీసింది.నందిగామ మండలం చేగూరు రెవెన్యూ శివారులో సర్వేనంబర్ 323లో గల 6 ఎకరాల భూమికి సంబంధించిన వ్యవహారంలో సయోధ్య కుదుర్చుకున్న ఒప్పందంలో సమయం దాటి వెళ్లడంతో ఇరువురు మిత్రుల మధ్య డబ్బుల వ్యవహారం కార్చిచ్చు రగిల్చింది.గడువు దాటిందని ఒకరూ...సమయం ఇవ్వాలని మరోకరు ఇరువురి మధ్య సయోధ్య కుదరకపోవడంతో రాయల సీమను పరితపించింది. ఇన్నాళ్లు కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి కోట్లు గడించిన ఆ ఇరువురి మిత్రుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమన్న స్థితికి చేరుకుంది.ఇంకేముంది నాకిస్తామని,అంగీకారం కుదుర్చుకున్న డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సదరు వ్యక్తి సర్వే నంబర్ 323లో గల భూమిలో కంకాలు త్రవ్వి,తిష్టి వేయడంతో పాటు,నిబంధనలను ఉల్లంఘించి చట్టాలను కాలరాసి సంబంధం లేని ఇంటిని ఆక్రమించడంతో పాటు మందు,విందులతో జల్సా చేయడం ఈ పరిసర ప్రాంతంలో భయానక వాతావరణం ఏర్పడింది.ఈ సంఘటనపై సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్యను వివరణ కొరగా భూవివాదంలో ఘర్షణ పడుతున్న ఇరువురిని పిలిపించి వారి మధ్య సమస్య పరిష్కారానికి కృసి చేస్తామన్నారు. బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తూ ,భయాందోళన వాతావరణం సృష్టించే వారిపై సత్వర చర్యలు ఉంటాయని హెచ్చరించారు.





చెగూరు శివారులో భూవివాదంలో డబ్బులు ఇవ్వలేదని ఇంటిని ఆక్రమించిన దృశ్యం

# సమస్య మీదీ..పరిష్కారం నాదీ

**-దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం**
**-ఏ సమస్యవున్న నా దృష్టికి తీసుకురండి**
**-చేవెళ్ల జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి వెల్లడి**



చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్ కాలనీఉన్న ఇనుప స్థంబాలను తొలగించి సిమెంట్ స్థంబాలను అమర్చిన చేవెళ్ల జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి

**చేవెళ్ళ,మార్చి 6, ప్రభాతవార్త**
గ్రామాలల్లో సమస్య ఉందని సమాచారం అందిస్తే చాలు క్షణాల్లో పరిష్కరించడం జరుగుతుందని చేవెళ్ల జడ్‌పిటిసి మర్పల్లి మాలతి క్రిష్ణారెడ్డి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో ఎన్నో సంవత్సరాలుగా ఇండ్ల మధ్యన ఇనుప స్థంబాలుండం మూలంగా వర్షాకాలంలో విద్యుత్ షాక్ తగులుతుందని గతంలో పాలకులకు పిర్యాదు చేసిన ఫిలితం లేకుండా పోయిందని, తమ కాలనీల్లోని ఇనుప స్తంబాలను తొలగించాలని చేవెళ్ల జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డికి సమస్యను విన్నవించిన వెంటనే తన స్వంత నిధులతో ఇనుప స్థంబాల స్థానంలో సిమెంట్ స్థంబాలను అమర్చి, దశాబ్దాకాలంగా నెలకోన్న సమస్యను క్షణాల్లో తీర్చారు. మాకు సమస్య ఉందని తెలిపిన వెంటనే స్పందిచి సమస్యను పరిష్కరించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. యాభై సంవత్సరాలు క్రితం ఏర్పాటు చేసిన ఇనుప స్థంబాలతో విద్యుత్ షాక్‌కు తగులు తుందని, పలు మార్లు అదికారులకు విన్నవించిన పలితం లేకపోవడంతో గ్రామస్తులు చేవెళ్ల జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డిని సంప్రదించిన వెంటనే ప్రజలు సమస్యను తన సమస్యగా తీసుకుని స్థంబాలను తీసుకువచ్చి దగ్గరుండి వేయించారు. ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్య ఇప్పుడు తీరిందంటూ గ్రామస్తులు సంతోషంను వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా చేవెళ్ల జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలు తీర్చేందుకు మాత్రమే ప్రజా ప్రతినిధులున్నారని, మీ సమస్యలను నేరుగా సమాచారం అందిస్తేచాలు క్షణాల్లో పరిష్కిరిస్తామన్నారు. గ్రామంలోని ఏ సమస్యనైనా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజల సమస్యలు తీర్చేందుకు నిరంతరం పాటు పడుతున్నానన్నారు. గ్రామస్తుల అండదండలున్నంత వరకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ముందుండి తీర్చుతామన్నారు.ప్రజలకు తాను నిరంతరం అందుబాటులో ఉంటామన్నారు. ప్రజల సహయ సహకారాలు అందించాలన్నారు.చేవెళ్ల గ్రామ ప్రజలు తనకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ నత్తి క్రిష్ణారెడ్డి,ఆంధ్రప్రభ విలేకరి బ్యాగరి గోపాల్, నాయకులు మద్దెల మల్లేష్, కానకమామిడి శివశంకర్‌రెడ్డి, బూరాన్ రమేష్, చాకలి క్రిష్ణా, బ్యాగరి శ్రీనివాస్, మర్పల్లి సాయికిరణ్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



మహిళలతో మాట్లాడుతున్న తహసీల్దారు విజయ్‌కుమార్

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 6,(ప్రభాతవార్త):**
మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని తహసీల్దారు విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఆర్యసమాజ్ భవన్ ఆవరణలో మహిళ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, కుర్చీల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దారు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు వంటింటికె పరిమితం కాకుండ సమాజంలో ఇతర రంగాల్లో కూడ రాణించాలని అన్నారు. మహిళలు ఏ పని చేసిన ఎంటో పట్టుదలతో చేస్తారని అన్నారు. నేడు మహిళ సంఘాలు సమర్ధవంతంగ నడుస్తుండడానికి మహిళలే కారణమని అన్నారు. గ్రామాల్లోని మహిళలు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి ఎంతో ఐఖ్యంగ ఉంటారని అన్నారు. ప్రతి ఒక్కరు మహిళలకు గౌరవం ఇవ్వాలని ఆయన పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మహెష్‌బాబు, ఎపిఎం రామస్వామి, సిసిలు రమేష్, స్వర్ణలత తదితరులు పాల్గోన్నారు.

## మున్నూరు కాపు సంఘం డైరెక్టర్‌గా బెక్కం అనిత

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 06,(ప్రభాతవార్త):** మున్నూరు కాపు మహిళ పరస్పర సహాకార పోదుపు పరపతి సంఘం లిమిటెడ్ డైరెక్టర్‌గా జిల్లెడు చౌదరిగూడ మండలంలోని జిల్లెడు గ్రామానికి చెందిన బెక్కం అనిత నియమితులైయారు. హైదరాబద్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో మున్నూరు కాపు మహిళ పరస్పర సహాకార పోదుపు పరపతి సంఘం లిమిటెడ్ చైర్మన్ అకుల లలిత పటేల్ అనితకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో పధవి భాధ్యతలు అప్పగించినందుకు సంఘ సభ్యలందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ సంఘ అభ్యున్నతి కోసం తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## దృష్టిలోపాలను నివారించేందుకే కంటి వెలుగు

**శంకర్‌పల్లి, మార్చి 6, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో భాగంగా దృష్టిలోపాలను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రెండవ విడత కంటి వెలుగు పథకం కార్యక్రమాన్ని సోమవారం శంకర్‌పల్లి మండలం గోపులారం సర్పంచ్ పొడవు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... వృద్దుల కోసం కంటి సమస్యలు ఉన్న వారి కోసం వారి జీవితాల్లో వెలుగు నింపాలన్నదే ముఖ్య ఉద్దేశ్యమన్నారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు, వైద్య అధికారులు తదితరులు ఉన్నారు.



కంటి వెలుగు పథకాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

## పూర్వ మహిళా విద్యార్థులకు సన్మానం



మహిళా విద్యార్థులను సన్మానిస్తున్న తోటి విద్యార్థులు

**ఇబ్రహీంపట్నం, మార్చి 6, ప్రభాతవార్త:**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం ప్రభుత్వ పాఠశాలలో 1983-84వ సంత్సరం ఎస్ఎస్‌సి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం తోటి మహిళా విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం మండల పరిధిలోని మగల్‌పల్లి వద్ద ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగింది.ఈ సందర్భంగా మహిళల కు కండువా కప్పి సన్మానించి వారితో కేక్ కట్ చేయించారు.కార్యక్రమంలో రాష్ట్ర లారి అసోసియేషన్ అధ్యక్షులు నందరెడ్డి,ఇబ్రహీంపట్నం లాయన్స్‌క్లబ్ సభ్యులు కెవి రమేష్‌రాజు రేణుక,సరళ, రాజేశ్వరి,నందకుమార్, సువర్ణ,అన్నపూర్ణ, నంద కుమార్, నాగభూషణం, చండీశ్వర్, భద్రప్ప,వీరమణి, వసుంధర, సునీత తదితరులున్నారు.

**సాధ్రి ఆధ్వర్యంలో...**
ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ వినోభనాగర్‌లోని సాధన కుటీర్‌లో సోమవారం సాద్రి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ముందుగా సరస్వతిమాత విగ్రహానికి పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వాలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సైకాలజిస్ట్ డా॥చిన్మయి భరద్వాజ్ పాల్గొని విద్యార్థినులతో మాట్లాడుతూ క్రమశిక్షణ,మనోధైర్యం ఆత్మవిశ్వాసం,మంచివ్యక్తిత్వంతో ఉండాలని సూచించారు.నల్లకంచె టిఎస్‌డబ్లూఆర్ఎస్‌జె,కెజివిబి విద్యార్థులు ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసి సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.ప్రత్యేక అతిథిగా నేచర్ క్యూర్ ఆసుపత్రి డా॥నాగలక్ష్మి హాజరయ్యారు.కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు సాద్రి ఇంచార్జి ప్రమోద బృందం అతితులకు ఘనంగా సన్మానం చేశారు.

## కడ్తాల గ్రామ పంచాయతీలో హోలీ వేడుకలు



మహిళలతో కలసి హోలీ సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

**కడ్తాల,మార్చి 6 ప్రభాతవార్త :**
కడ్తాల గ్రామ పంచాయతీలో సోమవారం ముందస్తుగా మహిళలతో కలసి హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు, కడ్తాల గ్రామ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి ఆధ్వర్యంలో మహనేత తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటాన్ని ఉంచి ఆయనపై హోలీ చల్లి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. అదేవిధంగా కడ్తాల గ్రామ పంచాయతీ మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో హోలీ పండగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల రైతు సమన్వ య కమిటి అధ్యక్షులు జోగు వీరయ్య, ఉపసర్పంచ్ రామకృష్ణ, నాయ కులు నరసింహ, నాగార్జున,మహేష్, ప్రశాంత్, సురేష్, వెంకటేష్, శ్రీను పాల్గొన్నారు.

## గట్టుఇప్పలపల్లిలో బ్యాంక్ బ్రాంచ్ శాఖ ఏర్పాటు చేయాలి



కిషన్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు,గ్రామస్థులు

**తలకొండపల్లి మార్చి6,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో ప్రజా అవసరాల నిమిత్తం ఏదైనా బ్యాంక్ బ్రాంచ్ శాఖ ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి కీషన్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ మండల ప్రజలు,బిజెపి నాయకులు కలిసి కోరారు.సోమవారం హైదరాబాద్‌లో జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి ఆధ్వర్యంలో కేంద్రం మంత్రి కిషన్ రెడ్డి,రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్‌ను కలిసి బ్యాంక్ సౌకర్యం దూరంగా ఉండడంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గట్టుఇప్పలపల్లిలో బ్యాంక్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగమణి లింగం గౌడ్,మహేష్,జంగయ్య గౌడ్,లక్ష్మణ రావు,కోల రమేష్,జంగోజీ వడ్డే విజయ్,పవన్ వాల్మీకి భూత్ అధ్యక్షుడు మండల యాదగిరి కొత్తపల్లి పవన్ ,సాయిరాం ,ప్రశాంత్,సాయి,బిజెపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఆట వస్తువులు అందజేత



**తలకొండపల్లి మార్చి6,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఆట వస్తువులను సర్పంచ్ చంద్రయ్య ఇప్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రైవేట్ స్కూల్లో కంటే ప్రభుత్వ స్కూళ్లలో ఉచిత విద్య,భోజనం పిల్లలకు ఆడుకోనికే ఆట వస్తువులు పచ్చటి చెట్లు విశాలమైన గ్రౌండ్ ఉటుందని కాబట్టి ప్రతి ఒక్కరూ ప్రభుత్వం స్కూళ్లకు పిల్లలను పంపించాలని సర్పంచ్ చంద్రయ్య సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం రాజేశ్వరి ,మేడం భూపతి నాయక్,గ్రామ సెక్రెటరీ బాలరాజ్,శ్రీశైలం,గ్రామ పంచాయతీ సబ్బంది, రాములు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి జీవితం రంగుల మయం కావాలి

**-హోళీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి ప్రియాంక**

**నందిగామ మార్చి16,ప్రభాతవార్త :** వసంత మాసంలో ఆనందోత్సవాల మధ్య జరుపుకునే హోళీ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితంలో రంగుల మయం కావాలని నందిగామ ఎంపిపి ఎం.ప్రియాంక శివ శంకర్ గౌడ్ కోరుకున్నారు.హోళీ పర్వదినం శుభ సందర్భంగా మండల ప్రజలకు ఆమె హోళి శుభాకాంక్షలు తెలిపారు.హోళీ పండగ వెళలో రసాయనికి రంగులు వాడకుండా జాగ్రత్తలు వహించాలని సూచనలిచ్చారు. కులమత,లింగం,వయో బేదం లేకుండా,పేద,ధనిక మధ్య తరగతి అనే బేదం లేకుండా ఆనందోత్సవాలతో హోళీ జరుపుకోవాలని వెంకమ్మ గూడ సర్పంచ్ బుయ్యని రజనీత వీరేందర్ గౌడ్,వీర్లపల్లి సర్పంచ్ చిందం రాములమ్మ,బుగ్గోని గూడ సర్పంచ్ బండి నీలమ్మరాజు,మొత్కుల గూడ సర్పంచ్ వానరాసి ఎల్లమ్మతో పాటు బీఆర్ఎస్ ప్రముఖులు హోళీ పర్వదినంతో పాటు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు.

## మాణిక్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

**జిల్లా కార్యదర్శి భగవంత్ రాజ్**

**తలకొండపల్లి మార్చి6,ప్రభాతవార్త :**
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జిల్లా కార్యదర్శి భగవంత్ రాజ్ ఉపాధ్యాయులను కోరారు.ఉపాధ్యా ఎమ్మెల్సీ ఎనికల ప్రచారంలో భాగంగా టిఎస్‌యుటిఎఫ్ తలకొండపల్లి ,ఆమనగల్ మండలాల కమిటీల ఆధ్వర్యంలో ఆయా మండలాలల్లోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు,కెజిబివిలు మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు తిరిగి టిఎస్‌యుటిఎఫ్ అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డి సీరియర్ నెంబర్ 17కి ఎదురుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరానికి నిరంతరం పోరాడతాను అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భగవంత్ రాజ్,జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ రాములయ్య,జిల్లా నాయకులు కె.శ్రీనివాసులు,ఆయా మండాలల అధ్యక్షప్రధాన కార్యదర్శులు,ఆంజనేయులు,సురేష్,శ్రీను నాయక్‌లు ఉన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



ఉపాధ్యాయులతో విద్యార్థులు

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 06,(ప్రభాతవార్త):**
విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యాయులుగ వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కలెక్టర్‌గా వైష్టవి, డిప్యూటి కలెక్టర్‌గా అర్చన, ఆర్‌జెడి అక్షిత, డిఈఓగా సమీర్, ఎంఈఓగా సానియా, హెచ్‌ఎంగా మానసలు వ్యవహరించారు. ఈ కార్యమ్రంలో పాఠశాల ప్రదానోపధ్యాడురాలు విజయమ్మ, సర్వమంగళ, విజయ్‌కుమార్‌రెడ్డి, నర్సింహులు, మనోహార్, మరియమ్మ, ప్రకాష్, రాజ్‌కుమార్, లక్ష్మన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్ధిక సహాయం

**తలకొండపల్లి మార్చి6,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని మాదాయపల్లి గ్రామానికి చెందిన తుడుం వెంకటయ్య మరణించడంతో విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 3వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జయమ్మ శ్రీనివాస్ ,బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ ,వార్డు సభ్యులు శాంతయ్య, యాదయ్య,రఘు రాములు,అంజయ్య,సత్యం గౌడ్,నిరంజన్ భగవాన్, కొమ్మగొని ఆంజనేయులు,శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

**మదాయిపల్లి గ్రామంలో :** మండల పరిధిలోని మదాయిపల్లి గ్రామానికి చెందిన తుడుం వెంకటయ్య మరణించడంతో వార్డు సభ్యుడు భయ్యా గౌరయ్య ద్వారా విషయాన్ని తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి తన ఉప్పల ట్రస్ట్ ద్వారా 3వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అజీజ్, వార్డు సభ్యులు బయ్య గౌరయ్య,నాయకులు భయ్యా తిరుపతయ్య బయ్య నరసింహ ,శీలం శ్రీను,మదిగట్ల రామస్వామి,మాదిగట్ల అమరేందర్,బయ్యా రవి,తదితరులు పాల్గొన్నారు.



తడ్కల్‌లో స్వయం పాలన జరుపుకుంటున్న విద్యార్థులు

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**కంగ్టి, మార్చి 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో సోమవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కలెక్టర్‌గా గణేష్, డిఈఓగా అభినయ్‌గౌడ్, ఎంఇఓగా సంపత్‌గౌడ్, ప్రధానోపాధ్యాయులుగా దొళిబాయి, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు విధులు నిర్వహించారు. ఉపాధ్యాయులుగా సేవలందించిన విద్యార్థులను సర్పంచ్ గడ్డపు మనోహర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు అభినందించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ముందస్తుగా హోలి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## మైనార్టీ కమిషన్ సభ్యుడు తన్వీర్‌కు సన్మానం



తన్వీర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సర్పంచులు

**న్యాల్‌కల్, మార్చి 6, ప్రభాతవార్త:** రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులు, మాజీమంత్రి, స్వర్గీయ మహ్మద్ ఫరీదుద్దీన్ తనయుడు మహ్మద్ తన్వీర్‌ను బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. సోమవారం జహీరాబాద్‌లోని మహ్మద్ తన్వీర్ నివాసంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాతంశెట్టి రాజ్‌కుమార్, హద్నూర్ సొసైటీ డైరెక్టర్ ఎంఆర్ ప్రవీణ్‌కుమార్, హద్నూర్ ఎంపిటిసి సభ్యులు మహ్మద్ సలీం, కల్బేమల్, మామిడ్గి గ్రామాల సర్పంచులు, న్యామతాబాద్, బసంత్‌పూర్ గ్రామాల సర్పంచ్ కుటుంబ సభ్యులు దేవదాస్, సంజీవ్‌లు మహ్మద్ తన్వీర్‌ను కలుసుకుని శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఉన్నతికి కృషి చేయాలని, అందుకు తమ వంతు సహకారం అందిస్తామని వారు హామీ చేశారు.

## మంత్రి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**



బిజెపి నుంచి బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకుంటున్న వార్డు సభ్యులు

సిద్దిపేట అర్బన్ మండలం ఎల్లుపల్లికి చెందిన ఆరుగురు బిజెపి వార్డు సభ్యులు మంత్రి హరీష్‌రావు సమక్షంలో సోమవారం ఆ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి మంత్రి హరీష్‌రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నిరటి రాజవ్వ, సందిరి మంజుల, కోమటిరెడ్డి బాలమణి, చెన్నోజు హేమలత, ఐరెని మల్లేశం, ఖమ్మం నరేందర్‌రెడ్డిలు బిజెపికి రాంరాం చెప్పి బిఆర్ఎస్‌లో చేరారు. మంత్రి హరీష్‌రావు కృషివల్లే సిద్దిపేట నియోజకవర్గం దేశంలోనే గొప్ప ఖ్యాతిని గాంచిందన్నారు. ఎల్లుపల్లి గ్రామం ఎంతో ఆదర్శ గ్రామమని..అదే స్ఫూర్తితో ఐక్యతతో ముందుకు వెళ్లి మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుకుందామని ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అమరవీరుల స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం



రాజమహేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న మంత్రి హరీష్‌రావు

**మిరుదొడ్డి, మార్చి 6, ప్రభాతవార్త :** మండలంలోని కొండాపూర్‌లో ఇటీవల నూతనంగా నిర్మించిన తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నం నిర్మాణానికి సహకరించిన బిఆర్ఎస్ నేత గుండం రాజమహేందర్‌రెడ్డిని శాలువా కప్పి మంత్రి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నాన్ని కొండాపూర్‌లో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. స్మారక చిహ్న ఏర్పాటుకు సర్పంచ్ పెద్ది కవితరాజు, బిఆర్ఎస్ నాయకులు రాజమహేందర్‌రెడ్డి కృషి చేయడం పట్ల మంత్రి మంత్రి హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ, ఎమ్మెల్సీలు యాదవరెడ్డి, ఫారూఖ్‌హుస్సేన్, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణుల సమక్షంలో ప్రత్యేకంగా అభినందించారు.

## సందు తండాలో హోలి సంబురాలు

**సంగారెడ్డి, మార్చి 6 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ మండల పరిధిలోని శివారు సందు తండాలో శ్రీ జగదీశ్వర్ నందు మహరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించే హోలి పండుగ సంబురాల్లో జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్‌నాయక్ పాల్గొన్నారు. సోమవారం ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ హోలి పండుగ కార్యక్రమాలు చేపట్టడం ఎంతో సంతోషకర విషయమన్నారు. హోలి పండుగ సందర్భంగా దేవస్థానం వద్ద గిరిజనులు చుట్టు పక్కల తండాల వారు ఉదయం నుంచి వచ్చి భజన కీర్తనలు చేశారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఇక్కడ రెండు రోజుల నుంచి జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. గిరిజనులు పెద్ద సంఖ్యలో వచ్చి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సాధుసంతులు ప్రజాప్రతినిధులు, తండా నాయకులు కర్ర సర్దార్ చల్లగిద్దా, తదితర గిరిజనులు పాల్గొన్నారు.

## రంగంపేట ప్రభుత్వ పాఠశాలలో డైనింగ్ హాల్, కిచెన్ షెడ్‌ల నిర్మాణానికి భూమిపూజ

**కొల్చారం, మార్చి ప్రభాతవార్త:** మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రంగంపేట ప్రభుత్వ పాఠశాలకు డైనింగ్ హాల్, కిచెన్ షెడ్ మంజూరీపై హర్షం వ్యక్తం చేసి పాఠశాల ఆవరణలో స్థల సేకరణ చేసి భూమిపూజ చేసిన నాయకులు. కొల్చారం మండలం రంగంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సుమారు 680 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 20 లక్షల రూపాయలతో డైనింగ్ హాల్, కిచెన్ షెడ్ మంజూరు అయ్యాయి. దీనిలో భాగంగా సోమవారం పాఠశాల ఆవరణలో రంగంపేట గ్రామానికి చెందిన నాయకుల ఆధ్వర్యంలో స్థల పరిశీలన చేసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పీఈటీ శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలలో కిచెన్ షెడ్, డైనింగ్ మాంజూరుకు కృషి చేసినందుకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ జగన్నాథం, నాయకులు బండి రమేష్, కంచర్ల నాగరాజు, కాశీనాథ్, ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ కొమ్ముల రవీందర్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ గోపిగారి దుర్గేష్‌గౌడ్, దానెల్, మద్దెల చంద్రశేఖర్, సాయాగడ్, చెన్నయ్య, శంకరయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడదూరంలో కొల్చారం మండలం

## నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకులు మురళీధర్ యాదవ్



మాట్లాడుతున్న మురళీధర్‌యాదవ్

**కొల్చారం, మార్చి 6 ప్రభాతవార్త:** మండల ప్రజలు ఏం అన్యాయం చేశారని, బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయడమే వీరికి శాపమా అని, మండలం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్ర గోళ్లోల్ల మురళీధర్ యాదవ్, బీజేపీ కొల్చారం మండల అధ్యక్షులు దయాకర్‌గౌడ్‌లు అన్నారు. సోమవారం కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి హనుమమ్మ గార్డెన్స్‌లో బీజేపీ నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. కొల్చారం మండల పోతంశెట్టి హనుమమ్మ గార్డెన్స్‌లో బీజేపీ నేతలు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకులు మురళీదర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మురళీధర్ యాదవ్, దయాకర్‌గౌడ్‌లు మాట్లాడుతూ కొల్చారం మండలం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. అంసానిపల్లి, వరిగుతం, కోనాపూర్ రహదారులు మరీ అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. మండలంలో ఇప్పటివరకు సింగిల్ డబుల్ బెడ్‌రూం నిర్మించలేదన్నారు. దళితబంధు, రుణమాఫీ పథకాల ఊసే లేదన్నారు. ఈ సందర్భంగా రాంపూర్ గ్రామంలో స్టోన్ క్రషర్ల బ్లాస్టింగ్ వల్ల నివాస గృహం నేలమట్టం అయిందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని గ్రామానికి చెందిన వెంకటేశం మురళీధర్ యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల ఉపాధ్యక్షులు జంగంగారి శ్రీకాంత్, పల్లె రవికాంత్, జోగిపేట బాబాగౌడ్, కడం యాదగిరి, రవీందర్ గౌడ్, యాదగిరి, రఘువీర్, మల్లాగౌడ్, మల్లేశం, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్న డిఎల్‌పిఓ

## అక్రమ నిర్మాణం ఫిర్యాదుపై డిఎల్‌పిఓ విచారణ

**బెజ్జంకి, మార్చి 6, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సర్వే నంబరు 606లో గల ప్రభుత్వ భూమిలో మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా ఇంటిని నిర్మిస్తున్నాడని స్థానికుడు ఉప్పులేటీ బాబు లోకాయుక్తాలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం హుస్నాబాద్ డివిజన్ డీఎల్‌పిఓ రాజీవ్‌కుమార్ సందర్శించి విచారించి ఫిర్యాదు దారుడు నిర్మాణదారుడి నుంచి లిఖిత పూర్వకంగా వాగ్ములాలను సంబంధిత అధారాలతో కూడిన దృవపత్రాలను సేకరించి వాటి అధారంగా నివేదిక రూపొందించి పై అధికారులకు అందజేస్తామన్నారు. ఇదిలా ఉండగా సదరు నిర్మాణదారుడు పలువురు ప్రజాప్రతినిధులకు మామూళ్ల అందజేశానని ఆరోపించగా కొద్దిపాటి గందరగోళం ఎర్పడింది. గతంలో తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన నాగజ్యోతి ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకుంది. అమె బదిలీ అయినప్పటి నుంచి మండలంలో ప్రభుత్వ భూములు మాయమవడంతో పాటు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని గ్రామస్తులు డీఎల్‌పిఓ ఎదుట ఆరోపించారు.

## మహిళా కండక్టర్లను సన్మానించిన డిపో మేనేజరు



మహిళా కండక్టర్‌లను సన్మానిస్తున్న డిపో మేనేజరు

**హుస్నాబాద్, మార్చి 6, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం హుస్నాబాద్ డిపో మేనేజరు వెంకటేశ్వర్ మహిళా కండక్టర్లను సిబ్బందితో కలసి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలను అందజేశారు. అనంతరం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న మహిళలకు పుష్పగుచ్చాలు అందించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బస్ డిపోలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన మహిళా కండక్టర్లకు బహుమతులు అందజేశారు. డిపోను లాభాల బాటలో నడిపేందుకు మహిళా కండక్టర్లు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ సుభవర్ధన్ స్టేషన్ మాష్టర్ తిరుమల్‌రావు, ఏఎమ్ఫ్ సామేల్, ఎస్టిఐ నర్సయ్య, మహేందర్, ఎమ్ఎస్ రెడ్డి, విడి రెడ్డి, సురేష్, మ్యాకల రాములుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి అనంత పద్మనాభ స్వామి జాతర మహోత్సవాలు

**పాపన్నపేట, మార్చి 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో కొలువై ఉండి భక్తులతో నిత్యపూజలందుకుంటున్న అనంత పద్మనాభ స్వామి జాతర మహోత్సవాలను ఈ నెల 7వ తారీఖు నుంచి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ కుమ్మరి జగన్నాథం తెలిపారు. జాతర మహోత్సవాలను పురష్కరించుకుని మంగళవారం బండ్ల ఊరేగింపు, బుధవారం స్వామివారి కళ్యాణోత్సవం, గురువారం రథోత్సవ కార్యక్రమాలను భక్తిశ్రద్దలతో నిర్వహించనున్నట్లు వివరించారు. జాతర మహోత్సవాలకు మెదక్ శాసన సభ్యులు పద్మాదేవేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కరణం ఉమాదేవిలు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో జాతర మహోత్సవాల్లో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని సర్పంచ్ కుమ్మరి జగన్నాథం సూచించారు.

## గిరిజనుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయొద్దు

### -గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షుడు నునావత్ మోహన్‌నాయక్

**హుస్నాబాద్‌టౌన్, మార్చి 6,ప్రభాతవార్త :** గిరిజనుల ఆరాధ్యదైవం అయిన శ్రీసంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి కార్యక్రమం ఫిబ్రవరిలో నిర్వహించాల్సి ఉండగా హుస్నాబాద్ నియోజకవర్గ అధికారులు, ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ నెల రోజుల తర్వాత మార్చిలో నిర్వహించడాన్ని బిజెపి గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షుడు నునావత్ మోహన్‌నాయక్ తప్పుపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఆరాధ్యదైవ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించకపోయినా పర్వాలేదు కానీ సమయపాలన లేకుండా నిర్వహిస్తూ మా మనోభావాలు, ఆత్మగౌరవాన్ని దెబ్బతీయవద్దన్నారు.

## ఆలయ పునర్ నిర్మాణానికి భూరీ విరాళాలు

**హుస్నాబాద్‌రూరల్, మార్చి6, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలోగల శ్రీమహాలింగేశ్వర పురాతన ఆలయ పునఃనిర్మాణానికి అదే గ్రామానికి చెందిన బొమ్మగాని ప్రజ్ఞ జ్ఞాపకార్థం వారి నానమ్మతాతలు సోమవారం రోజున రూ 1లక్ష నూట పదహారు రూపాయల భూరీ విరాళాన్ని గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్‌కు అందిచగా అలుమల్ల స్వరూపరాణిరామ్‌రెడ్డిలు సైతం 1లక్ష 116రూలను రామ్‌రెడ్డి తల్లితండ్రుల జ్ఞాపకార్థం అందిచడంతో పాటు అయిలేని రాంరెడ్డి రూ 10,116 విరాళం అందిచినట్లు రమేష్ తెలిపారు. ఇంకా దాతలు ఎవరు ఉన్నా ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని సర్పంచ్ రమేష్ పిలుపునిచ్చారు.

## వివక్షతలేని సమాజ నిర్మాణం కావాలి : ఎంపిపి

**కొండపాక, మార్చి 6, ప్రభాతవార్త :** మహిళల పట్ల వివక్షతలేని సమాజం నిర్మాణ కోసం అందరు కృషి చేయాలని ఎంపిపి ర్యాగల్ల సుగుణ అన్నారు. సోమవారం దుద్దెడలో మహిళ దినోత్సవ వేడుకలు ఐఆర్‌డిఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నాబార్డు వారి సహకరంతో ప్రపంచ మహిళ దినోత్సవాన్ని పురష్కరించుకొని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అరెపల్లి మహదేవ్‌తో కలిసి ఆమె మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండలని కోరారు. మహిళలు చైతన్యవంతమైతెనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. మగ్గం వర్క్‌లో 15 రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న వారికి నాబార్డు డిడిఎం శ్రీ సేసిల్ తిమోతి ఎంపిటిసీ గురజాడ బాలాజీ, స్వచ్ఛంద సంస్థ కె. రాజలింగం చేతుల మిదుగా సర్టిఫికేట్లను అందించారు.

## పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టకు రూ. 10 వేలు విరాళం

**కొండపాక, మార్చి 6, ప్రభాతవార్త :** ముదిరాజ్ కులం అరాద్య దైవం పెద్దమ్మతల్లి దీవేనలతో సమృద్ధిగా పంటలు పండి గ్రామం సుభిక్షంగా ఉండాలని రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, ఎంపిటిసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ కోరారు. సోమవారం లకుడారం మదిర కోలోనివంపు కాకులగడ్డలో నిర్మించిన దేవాలయంలో వారం రోజుల్లో జరగనున్న పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆయన రూ॥ 40 వేలను ముదిరాజ్ కుల పెద్దలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల కుల దైవం పెద్దమ్మతల్లి అని ఆమ్మవారిని కొలిచిన వారికి ఆమె అండగా ఉంటుందన్నారు. పెద్దమ్మతల్లి దీవేనలతో గ్రామ ప్రజలంత ఆయురారోగ్యలతో ఉండాలని అకాంక్షించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కంకనాల మల్లేశం, పార్టీ సీనియర్ నాయకుడు ఈగ స్వామి, ముదిరాజ్ కుల పెద్దలు పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



కెసిఆర్, హరీష్‌రావు, సతీష్‌కుమార్ చిత్రపటాలకుపూలమాలవేస్తున్న జడ్పిటిసి

**అక్కన్నపేట, మార్చి 6, ప్రభాతవార్త :** మండలంలోని అంతకపేట నుండి చిన్నగుబ్బడి గ్రామం వరకు బిటి రోడ్డు మంజూరైన సందర్భంగా సోమవారం రోజున రోడ్డు మంజూరుకు ప్రతిపాదనలు పంపిన స్థానిక ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్‌తో పాటు సహకరించిన మంత్రులు తన్నీరు హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావులతో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్‌ల చిత్రపటాలకు అక్కన్నపేట జడ్పిటిసి భూక్య మంగశ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు మంజూరు చేపించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇర్రి లావణ్య రాజిరెడ్డి, ఉపసర్పంచ్ సమ్మయ్య, నాయకులు రఘుపతి, పాషా తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయకర్తగా నూక సంపత్

**హుస్నాబాద్, మార్చి 6, ప్రభాతవార్త :** ప్రపంచ తెలుగు సాహితి బ్రహ్మోత్సవాల ప్రధాన సమన్వయకర్తగా కవి, డిసైనర్, సాహితి సేవకులు శ్రీశ్రీ కథా వేదిక జాతీయ కార్యదర్శి హుస్నాబాద్ పట్టణానికి చెందిన నూక సంపత్ కుమార్ ఎంపికయ్యారు. శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మెన్ డా కత్తిమండ ప్రతాప్, చేజర్ల ఇంద్రాణి ట్రస్ట్ చైర్మెన్ కింగ్ ఇంద్ర సంయుక్త ఆధ్వర్యంలో ఏప్రిల్ 9,10తేదీల్లో జరగనున్న ప్రపంచ తెలుగు సాహితి బ్రహ్మోత్సవాల ప్రధాన సమన్వయకర్తగా నూక సంపత్‌కుమార్ వ్యవహరించనున్నట్లు ఆయన తెలిపారు.

## మగువ లేనిదే మనుగడ లేదు ....

**హుస్నాబాద్, మార్చి 6, ప్రభాతవార్త :** యత్ర నార్యస్థు పూజ్యంతే రమంతే తత్ర దేవతా: అనే సూక్తిని మహిళలు ఎక్కడైతే పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని చెపుతారని మండల పరిషత్ అధ్యక్షురాలు లకావత్ మానస అన్నారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత మాట్లాడుతూ స్త్రీ లేనిదే గమనం లేదు. స్త్రీ లేనిదే జననం లేదు సృష్టికి మూలం అమ్మ అని అన్నారు.. వంటింటి కుందేల్లా కాకుండా అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజంలో ఉన్నత స్థాయిలో ఎదగాలని హుస్నాబాద్ మండల పరిషత్ అధ్యక్షురాలు లకావత్ మానస వ్యాఖ్యానించారు. చివరకు ఇంటిని లక్షణంగా తీర్చిదిద్దుతూ ఆర్థికంగా ఎదిగేందుకు దోహదం చేసేది ఒక మహిళేనని మానస అన్నారు. అనంతరం హుస్నాబాద్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు మణీలను శాలలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిట్టల రాజ్‌బహదూర్ మండల విద్యాధికారి దేశిరెడ్డి, గ్రామ సర్పంచ్ బత్తిని సాయిలు, ఎంపిటిసి బొమ్మగాని శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




మహిళా ప్రధానోపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం : చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

**దౌల్తాబాద్, మార్చి 6 ప్రభాతవార్త :** దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని హైమద్‌నగర్, ముబారస్‌పూర్ గ్రామాలలో హత్ సే హత్ జోడో యాత్రలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసిఆర్ గతంలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. ముఖ్యంగా డబుల్ బెడ్ రూంలు ఇండ్లలో నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. దుబ్బాకలో రఘునందన్‌రావు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ ప్రజలను గాలికి వదిలి తాను మాత్రం దుబ్బాకలో పెద్ద ఇల్లు నిర్మించు కున్నాడని అన్నారు. 8 ఏళ్లుగా ఎంపీగా కొత్త ప్రభాకర్‌రెడ్డి ఉండి దుబ్బాక నియోజకవర్గానికి ఎన్ని నిధులు తీసుకువచ్చాడో శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేసారు. సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాలకు అధికంగా నిధులు మంజూరు చేస్తూ దుబ్బాక నియోజకవర్గాన్ని మాత్రం గాలికి వదిలేసారని అన్నారు. ముత్యంరెడ్డి ముందు చూపుతోనే కూడవెల్లి వాగుపై చెక్‌డ్యాంలను నిర్మించారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో మద్యం ఏరులై పారిస్తూ పేద ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. నిత్యావసర ధరలు భారీగా పెరగడంతో పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన మండిపడ్డారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని నిరుద్యోగులను మోసం చేసారన్నారు. త్వరలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తనని దుబ్బాక ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజల సమస్యలను అన్నింటిని పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు రేపాక తిరుపతి, కర్నాల శ్రీనివాస్, దశరథరెడ్డి, పడాల రాములు, బండారు లాలు, సుధాకర్, షాదుల్లా తదితరులు పాల్గొన్నారు



హైమద్‌నగర్‌లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి

## సుక్కల్ తీర్థ గ్రామంలో ఆయుష్ కార్యక్రమం

**కంగ్టి, మార్చి 6, ప్రభాతవార్త:** మండలంలోని సుక్కల్ తీర్థ్ గ్రామంలో ఆయుష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో ఆయుష్ ఆయుర్వేదిక్ వైద్యులు నారాయణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కరదీపికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులకు ఆయుర్వేదం చికిత్సలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు, గ్రామస్థులకు బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ప్రతి వ్యక్తి నిత్యం కాలినడక నడవాలని, వ్యాయామం చేయాలని, యోగా ఆచరించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురితో యోగాసనాలు చేయించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమేష్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదేవి, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బయాలజీ పరీక్షలు

**సంగారెడ్డి, మార్చి 6, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో సోమవారం విద్యార్థులకు బయాలజీ పరీక్షలు నిర్వహించారు. తెలంగాణ బయజికల్ సైన్స్ ఫోరం (టిబిఎస్ఎఫ్) సంగారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి విద్యార్థులకు బయాలజీ విషయంలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం మనూర్‌లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 82 మంది విద్యార్థులు (తెలుగు మీడియం 43 మంది, ఇంగ్లీష్ మీడియం 39 మంది) పరీక్షలు రాశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ ఏప్రిల్ 3వ తేదీ నుంచి ప్రారంభం కానున్న 10వ తరగతి వార్షిక పరీక్షలకు ఈ పరీక్షలు రాయడంతో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పరీక్షలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించేందుకు కృషి సల్పుతున్న టిబిఎస్ఎఫ్ ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు బిరదార్ మల్లికార్జున్, ధన్ సింగ్ నాయక్, లక్ష్మణ్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేత

**శివ్వంపేట, మార్చి 6 ప్రభాతవార్త:** మండలకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త నియ్యడి నాగరాజు అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త సోమవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అధైర్య పడవద్దని, అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఆయన వెంట సర్పంచి పి.శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి పద్మ వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, వార్డు సభ్యులు పోచాగౌడ్, వంజరి కొండల్, పంబాల సంతోష్, నియ్యడి సింహం, నాయకులు దొడ్ల అశోక్, దావూద్, గౌరిశంకర్, ఖదీర్, ముద్దగళ్ల రాజు, పత్రాల రాజు, అరిగె వెంకటేష్, దర్శన్, బొట్టు శివ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగొట్టిముక్కులలో ఘనంగా బీరప్ప జాతర ఉత్సవాలు

**శివ్వంపేట, మార్చి 6 ప్రభాతవార్త:** మండలంలోని పెద్దగొట్టిముక్కుల గ్రామ శివారులో వెలసిన బీరప్ప స్వామి జాతర ఉత్సవాలు సోమవారం నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారికి అగ్నిగుండాలు, పూజలు నిర్వహించడం జరిగింది. ఉత్సవాలకు జిల్లా ఆర్థిక ప్రణాళిక సంఘం సభ్యులు, జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర నిర్వాహకులు జెడ్పీటీసీ మహేష్‌గుప్తకు స్వామి వారికి తీర్థప్రసాదాలను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి బీరప్ప జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, గ్రామ సర్పంచి గొల్ల చంద్రకళ శ్రీశైలం, ఉప సర్పంచి మోకాళ్ల నవీన్, ఎంపీటీసీ సులోచన ధర్మారెడ్డి, కోఆపరేటివ్ డైరెక్టర్ అల్లాడి వీరేశం, మాజీ సర్పంచి మన్నె నర్సింలు, నాయకులు మామిడి నర్సారెడ్డి, వాకిటి వీరారెడ్డి, బోయిని నాగరాజు, జాతర ఉత్సవ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**బెజ్జంకి, మార్చి 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దాచారం గ్రామానికి చెందిన రెడ్డబోయిన పోచయ్య అనే వ్యక్తి ఇటీవల తోటపల్లి రిజర్వాయర్లో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందగా సోమవారం బాధిత కుటుంబీకులను మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు అక్కరవేణి పోచయ్య పరామర్శించి ఓదార్చారు. అయన వెంట ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## 'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోండి

**నంగునూర్, మార్చి 6, ప్రభాతవార్త :**ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్య క్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి ప్రవీణ్‌నాయక్ అన్నారు. సోమ వారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి నేత్రవైద్యం చేయించుకోలేకపోతున్నారనే ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామాల వారిగా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచిత చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. గ్రామంలోని 18 యేండ్లు నిండిన ప్రతి ఒక్కరూ విధిగా కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. పరీక్షల అనంతరం కంటి అద్దాలు అవసరం ఉన్న వారికి వెంటనే కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో 5 రోజుల పాటు కంటి వెలుగు శిబిరం కొనసాగుతుందన్నారు. కంటి వెలుగు శిబిరంలో ప్రతి ఒక్కరూ చికిత్సలు చేయించుకొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి నితీష్‌కుమార్, సర్పంచ్ లక్ష్మీ, ఉప సర్పంచ్ బిక్షపతి, నాయకులు పర్శరాములు, యాదగిరి, వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాసంస్థల వద్దకే ఎస్‌బిఐ సేవలు

**జగదేవ్‌పూర్, మార్చి 6 (ప్రభాతవార్త):** విద్యార్థులకు ఎస్‌బిఐ ఖాతాలు కల్పించేందుకు విద్యాసంస్థల వద్దకే నేరుగా వెళ్లి ఖాతాలు తీయడం జరుగుతుందని జగదేవ్‌పూర్ ఎస్‌బిఐ మేనేజర్ మనోహర్ అన్నారు. సోమవారం జగదేవ్‌పూర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినిలకు బ్యాంకు ఖాతా పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌బిఐ సేవలను విస్తరించేందుకు విద్యార్థుల పొదుపు ఖాతాలను తెరిచేందుకు నేరుగా దరఖాస్తు ఫారాలను స్వీకరించి విద్యాసంస్థల వద్దకే వెళ్లి బ్యాంకు ఖాతా పుస్తకాలను అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ సిబ్బంది శ్రీధర్, చంద్రశేఖర్, కళాశాల అటెండర్ రాములు పాల్గొన్నారు.

## హోలీ పండుగకు మేము రెడీ

**జగదేవ్‌పూర్, మార్చి 6 (ప్రభాతవార్త):** హోలీ వేడుకలను జరుపుకోవడానికి ముందస్తుగా మేము రెడీ అంటూ ఉత్సాహంగా ఉన్నారు కొంత మంది చిన్నారులు. మంగళవారం జరిగే హోలీ వేడుకల్లో భాగంగా జగదేవ్‌పూర్ మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన కొందరు చిన్నారులు రోడ్డు పక్కన ఉన్న మోదుగ చెట్ల వద్దకు వెళ్లి మోదుగ పూలను తీసుకురావడం కనిపించింది. దీనిపై వారిని అడుగగా చిన్నారులు ఈ పూలను తీసుకెళ్ళి ఉడకబెట్టి రంగులను తయారుచేసుకొని హోలీ వేడుకలను

## నీట మునిగి యువకుడి మృతి

**పాపన్నపేట, మార్చి 6, ప్రభాతవార్త:** ఏడుపాయల చెక్‌డ్యాంలో ప్రమాదావ శాస్తు నీట మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం జరిగింది. పోలీసులు, కుటుంబసభ్యుల కథనం ప్రకారం... సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం కొల్కూర్ గ్రామానికి చెందిన బోయిని వెంకటేశ్(26) ఆదివారం ఏడుపాయాలకు చేరుకుని వనదుర్గమ్మను దర్శించుకు ముందుకు చెక్‌డ్యాంలో స్నానం ఆచరిస్తుండగా ప్రమాదావశాస్తు నీట మునిగిపోయాడు. ఇది గమనించిన ప్రజలు వెంటనే పాపన్నపేట పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు గజ ఈతగాళ్లతో వెంకటేశ్ కోసం నీటిలో వెతికినా కనిపించలేదు. అప్పటికే చీకటి పడిపోవడంతో సోమవారం ఉదయం గాలింపు చర్యలు చేపట్టగా వెంకటేశ్ మృతదేహం లభ్యమయింది. మృతుడి తండ్రి గోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

## అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

**కొల్చారం, మార్చి 6 ప్రభాతవార్త:** అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం కొల్చారం మండలం రంగంపేట గ్రామ శివారులో జరిగింది. ఏఎస్ఐ తారాసింగ్ కథనం ప్రకారం...రంగంపేట గ్రామ శివారులోని పెద్దమ్మ గుడి వెనకాల కొత్త చెరువుకు వెళ్లే దారిలో ఒక మృతదేహం కనబడినట్లు సమాచారం తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకున్నామని, మృతుడు ప్రకాశం జిల్లా పొదిలి మండలం కాటువారిపాలెంకు చెందిన ఆంజనేయులుగా గుర్తించినట్లు తెలిపారు. ఇక్కడే పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించామని ఎస్ఐ తారాసింగ్ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నాడు.